# మనం

## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

గురువారం - 26 - మార్చి - 2026 : పేజీలు 8


## కనిగిరి మండలంలో వాల్మీకి స్మశాన స్థలం వాల్మీకులకే కేటాయించాలి

### వాల్మీకి సంఘాల నాయకుల డిమాండ్



**అనంతపురం మార్చి 25 మనం న్యూస్ :** మార్కాపురం జిల్లా కనిగిరి మండలంలోని బోయపాలెం వీధికి చెందిన వాల్మీకి స్మశాన స్థలం కొంతమంది స్వార్థ పరులు కబ్జా చేసి వన్ బి అడంగల్‌లో పేరు నమోదు చేసుకున్నారని దీనిని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఖండిస్తున్నామని వాల్మీకుల స్మశాన స్థలాన్ని వాల్మీకుల కేటాయించాలని వాల్మీకి సంఘం మరియు దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం అనంతపురంలోని బహుజన యువసేన రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు పై విధంగా స్పందించారు. ఈ సందర్భంగా

మిగతా 2లో

## ఏదైనా జరిగితే...

# బాధ్యులెవరు!?





నగరం నడిబొడ్డున బెంగళూరు బేకరీ పక్కన ఎలాంటి సెట్ బ్యాక్స్ లేకుండా ప్లానింగ్ నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న తాత్కాలిక లీజు నిర్మాణ వ్యాపార సముదాయం ఇదేఖీ ఈ భవన నిర్మాణానికి వెనకవైపు స్పష్టంగా కనబడుతున్న పాఠశాల నిర్వహణ భవనం.

- పక్కనే పాఠశాల పొంచి ఉన్న ప్రమాదం
- తాత్కాలిక లీజంటూనే అడ్డదిడ్డంగా నిర్మాణం
- ప్లానింగ్ నిబంధనలకు విరుద్ధం కాసులతో కళ్ళు మూసుకున్న అధికారులు
- ఏసీబీ, విజిలెన్స్‌కు భయపడని అక్రమ నిర్మాణదారులు

మిగతా 2లో

**అనంతపురం, మార్చి 25 మనంన్యూస్:** దురాశ, దుర్బుద్ధి, అతి కాసుల దాహం పక్కవారిని సైతం ప్రమాదంలోకి నెట్టేస్తుందట. చింత చచ్చినా పులుపు చావ లేదుఅన్నట్లుగాఒకవైపు అనంతనగరంలో ప్లానింగ్ విభాగంపై ఏసీబీ దాడులు , పలు భవన నిర్మాణాల పరిశీలన సాగుతున్నప్పటికీ ఇసుమంతైన భయం లేకుండా పోతుంది అక్రమ నిర్మాణదారుల్లో. దీనికి తోడు నిజాయితీ అవినీతి

# ఎస్.ఆర్ అదనపు బాదుడు



- ఫీజు కాకుండా అదనంగా రూ.1500 వసూలు చేసిన ప్రిన్సిపాల్ ఎం. గంగాభవాని
- గత ఏడాది ఫ్రెషర్స్ డే కలెక్షన్స్ స్వాహా
- అయినవారికి ఆకులు.. కాని వారికి కంచాలు
- పరాకాష్టకు చేరిన పైశాచికత్వం

**అనంతపురం మార్చి25 మనంన్యూస్ :** అనంతపురం నగరంలోని గుత్తి రోడ్డు మార్కెట్ యార్డ్ ఎదురుగా ఉన్న ఎస్.ఆర్ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎం గంగాభవాని అక్రమాల చాంతాడు రోజుకు ఒక బారెడు పెరుగుతూనే ఉంది. గత ఏడాది ఫ్రెషర్స్ డే కలెక్షన్ స్వాహా చేసినట్లు నిన్నటి వరకు జరిగిన ప్రచారం. అయితే తాజాగా మరో అవినీతిని విద్యార్థినుల తల్లిదండ్రులు బయటపెట్టారు. కాలేజీ ఫీజు మొత్తం చెల్లించిన తర్వాత అదనంగా ప్రిన్సిపల్ ఫీజు అని రూ.1500 ప్రిన్సిపల్ ఎం. గంగాభవాని వసూలు చేసినట్లు విద్యార్థినుల తల్లిదండ్రులు వాపోతున్నారు. హాట్ వాటర్ కోసం 1500 చెల్లించినప్పటికీ తమ పిల్లలకు వేడి నీరు అందించలేదని పేరెంట్స్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా గౌరవప్రదమైన ప్రిన్సిపల్ హోదాల్లో ఉన్న ఎం. గంగ భవాని కొంతమంది విద్యార్థినుల పట్ల విపరీత వివక్ష చూపుతూ వేధింపులకు గురి చేస్తున్నట్లు కూడా బాలికల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రిన్సిపల్ ఎం. గంగ భవాని అడ్మిషన్ చేసిన విద్యార్థినులను చాలా జాగ్రత్తగా మంచి కేరింగ్ చూపిస్తుందని విద్యార్థులు తల్లిదండ్రులు తెలిపారు. ఇతరుల ద్వారా అడ్మిషన్ పొందిన విద్యార్థినులను ప్రిన్సిపల్ గంగాభవాని రాచి రంపాన పెడుతోందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎస్. ఆర్ కాలేజీ అంటేనే తమ పిల్లలు భయపడుతున్నారని తల్లిదండ్రులు బాధపడుతున్నారు. ప్రిన్సిపాల్ ఎం. గంగాభవాని పైశాచకత్వం పరాకాష్టకు చేరిందని పలువురు వాపోయారు. ఇతరులు అడ్మిషన్ చేసిన బాలికలు తీవ్రమైన అనారోగ్యానికి గురైనప్పటికీ ఎస్.ఆర్ ప్రిన్సిపల్ ఎం.గంగ భవాని తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించినట్లు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఎస్.ఆర్ కళాశాలకు ఒక దండం అని పలువురు తెలిపారు. ఇంకొన్ని అక్రమాలు మరొక కథనంలో.

## ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ త్వరగా ఆరోగ్యంతో కోలుకోవాలి

### కాంగ్రెస్ వర్కింగ్ కమిటి సభ్యులు డాక్టర్ రఘువీరారెడ్డి



**మడకశిర, మార్చి 25, మనంన్యూస్:** అఖిల భారత కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోని యా గాంధీ సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని కాంగ్రెస్ వర్కింగ్ కమిటి సభ్యులు డాక్టర్ రఘు వీరా రెడ్డి దేవుడిని ప్రార్థించి కోరుకున్నారు. సోనియా గాంధీ అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరిన విషయం తెలుసుకుని తాను ఆందోళన చెందుతున్నానని అయన బుధవారం ఎక్స్ సోషల్ మీడియా వేదికగా ట్విట్ చేసారు.ఆమె త్వరగా కోలుకోవాలని అయన ఆకాంక్షిం చారు.శ్రీమతి సోనియా గాంధీ అనారోగ్య పరిస్థితిని అ దిగమించి త్వరలోనే సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి వస్తారని రఘువీరారెడ్డి తెలిపారు.

# సైబీరియన్ పక్షులను సంరక్షిస్తాం



- స్థానికుల సహకారం హర్షించతగినది
- గొలుసుకట్టు చెరువులను పునరుద్ధరిస్తాం
- వచ్చే వర్షాకాలం నాటికి కాలువలు సిద్ధం చేస్తాం
- వీరాపురం పక్షుల సంరక్షణ కేంద్రం వద్ద కలెక్టర్

**చిలమత్తూరు, మార్చి 25, మనంన్యూస్ :** చిలమత్తూరు మండలం వీరాపురం పంచాయితీలోనిసైబీరియన్ వలస పక్షుల కేంద్రాలను సంరక్షిస్తామని సత్య సాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న ఏకైకవలసపక్షుల కేంద్రం వీరాపురాన్ని ఆయన బుధవారం సందర్శించారు. గ్రామంలోని పక్షుల విడిది కేంద్రాలను అధికారులతో అడిగి తెలుసుకున్నారు. కొత్తగా ఏర్పాటు చేసిన వాచ్ టవర్ పైకి వెళ్లి పక్షుల గూడులను, అందులో ఉన్న పక్షుల గుడ్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం వీరాపురం గ్రామస్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. 15 వేల కిలోమీటర్ల దూరంలో ఉండే సైబీరియా ప్రాంతం నుంచి వచ్చే ఎర్ర కాళ్ళ కొంగలు ఈ ప్రాంతాన్ని అవాస ప్రాంతంగా ఎంచుకోవడానికి స్థానికుల సహకారమే కారణమన్నారు.కొంగలనుతమబిడ్డల వలే చూసుకోవడం వల్లేప్రతి ఏడాది ఇక్కడికి వస్తా యన్నారు.పక్షులకుసౌకర్యాలుకల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.అందులో భాగంగా

మిగతా 2లో





# సైబీరియన్ పక్షులను సంరక్షిస్తాం

చుట్టుపక్కల చెరువుల్లో నీరు నిల్వ ఉండేలా అభివృద్ధి చేస్తామన్నారు. గొలుసు కట్టు విధానంలో చెరువుల కాలువులను వెడల్పు చేసి, వచ్చే వర్షాకాలం నాటికి నీటి నిల్వలు పెంచే విధంగా చూస్తామని తెలిపారు. స్థానికులు మరింత సహకారం అందిస్తే లక్ష్యాలకు అనుగుణంగా పక్షులను కాపాడవచ్చని చెప్పారు. చెరువుల్లోని మట్టిని పొలాలకు తోలుకోవడానికి అనుమతి ఇవ్వాలని రైతులు కోరారు. నిబంధనలకు అనుగుణంగా రైతుల పొలాలకు మట్టిని తరిలించే విధంగా అనుమతులు ఇస్తామని హామీ ఇచ్చారు. మరోవైపు పారిశ్రామిక అవసరాల కోసం తమ ప్రాంతంలో భూమిని సేకరించకుండా నిషేధం విధించాలని స్థానికులు కోరారు. ఈ కార్యక్రమానికి రెవెన్యూ, అటవీ, పర్యాటక, పంచాయితీ శాఖ జిల్లా ఉన్నతాధికారులు, మండల స్థాయి అధికారులు, స్థానిక సిబ్బంది, గ్రామస్థులు హాజరయ్యారు.

# గ్యాస్ సిలిండర్ సరఫరాపై ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్దు



**గుడిబండ మార్చి 25 మనంన్యూస్** : గ్యాస్ సిలిండర్ల వినియోగదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా గ్యాస్ సిలిండర్లు సరఫరా చేయాలని మడకశిర ఆర్డీఓ ఆనంద్ కుమార్ సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని శ్రీ విష్ణు ప్రియ గ్యాస్ ఏజెన్సీ, గోదాంను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం గోదాంలోని ఎల్పీజీ సిలిండర్ల నిల్వ,పంపిణీ విధానాన్ని పరిశీలించారు.గ్యాస్ బుక్ చేసుకున్న వినియోగ దారులకు సరఫరా చేయకుండా సిలిండర్లను పక్కదారి పట్టించినట్లు తేలితే ఏజెన్సీ సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు ఎటువంటి అపోహలకు లోను కాకుండా గ్యాస్ వాడకాన్ని సక్రమంగా వినియోగించు కోవాలని కోరారు.గ్యాస్ సరఫరా చేసే సమయంలో స్టాక్ రిజిస్టర్లను సక్రమంగా నిర్వహిస్తూ, గోదాం ప్రాంగణంలో భద్రతా నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు.అనంతరం తహశీల్దార్ కార్యాలయం చేరుకుని మండల వ్యాప్తంగా ఉన్న సర్వేర్లతో వీఆర్వోలతో సమీక్ష నిర్వహించి భూ రీ సర్వే పకడ్బందీగా నిర్వహించి మండలంలోని భూమి కలిగిన రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీధర్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ నేలకోటప్ప, మండల సర్వేయర్ పణికిషోర్, వీఆర్వోలు సచివాలయాల సర్వేర్లు రెవెన్యూ సిబ్బంది, శ్రీ విష్ణు ప్రియ గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంపర్ కార్యనిర్వాక కార్యదర్శి దేగల కృష్ణమూర్తి

**సింగనమల మార్చి 25 మనంన్యూస్** : శింగనమలమండలం గుమ్మేపల్లి గ్రామంలో పశువులనివారణకు ఉచిత టీకా కార్యక్రమము సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్య నిర్వాహక కార్యదర్శి దేగల కృష్ణమూర్తి తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుమ్మేపల్లి కల్లుమడి సచివాలయ పరిధిలోని పశువులకు గాలికుంటు వ్యాధి రాకుండా ఉచితముగా టీకాలు వేయు కార్యక్రమమును గ్రామం లోని లోని పశువుల యజమానులందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పశు సంవర్ధక శాఖ సిబ్బంది ప్రతి గ్రామంలోను నాలుగు నెలలు దాటిన ప్రతి పశువుకు ఉచిత టీకాలను వేయడం జరుగుతుందని అన్నారు. పశువుల యజమానులు ఆవు జాతి మరియు గేదే జాతి పశువులకు ఉచిత టీకాలను వేయించి గాలికుంటు వ్యాధి రాకుండా తమ పశువులను కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ పశువైద్య సిబ్బంది మల్లికా వలి గాయత్రి శేఖర్ తదితరులు పాల్గొన్నారు



# ఏదైనా జరిగితే..బాధ్యులెవరు!?

నిరోధక శాఖ అధికారుల పైనే చమత్కారాలు చేస్తున్నారు బరితెగించిన అక్రమ నిర్మాణదారులు. ఆదిలోనే అక్రమ నిర్మాణాలను అడ్డుకట్ట వేయాల్సిన స్థానిక ప్లానింగ్ అధికారులు సైతం కాసులతో కళ్ళు మూసుకోవడం విశేషం. వారందరి నిర్లక్ష్యం పాపం అమాయక పక్క వారిని సైతం ప్రమాదంలోకి పడేస్తుందంటే మీరు నమ్ముతారా.. అవును మనం చెబుతున్నది అక్షర సత్యం. ఆ వివరాల్లోకెళ్తే...

**పొంచి ఉన్న ప్రమాదం....**నగరం నడిబొడ్డున ప్లానింగ్ నిబంధనలు అతిక్రమించి తాత్కాలిక లీజు నిర్మాణం అంటూ క్లాక్ టవర్ సమీపంలోని బెంగళూరు బేకరీ పక్కన ఓ నిర్మాణం సెలవు దినాల్లో శరవేగంగా సాగుతోంది. ప్లానింగ్ నిబంధనలు అతిక్రమించి సాగుతున్న ఈ నిర్మాణం పై గతంలోనే పలు దినపత్రికలు ఏసీబీ అధికారుల తనిఖీల సమయంలో కథనాలు కూడా రాశాయి. అయితే తమకేమీ భయం లేదు ఆ" పాదం తోడుంది అన్నట్లుగా ఆ భవన నిర్మాణ యాజమాని వెంకటేశులు వ్యవహరిస్తున్న తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. నిర్మాణ అనుమతుల్లోనూ ఎన్నో అనుమానాలు ( దరఖాస్తు చేసుకున్న ఒక్కరోజు వ్యవధిలోనే రూ.50 వేలతో ప్రైవేట్ ఎల్ టి పి సొంత అనుమతి మంజూరు) సరే ప్రైవేట్ వ్యక్తి మంజూరు చేసిన ఈ అనుమతి ప్లానింగ్ నిబంధనలకు అనుగుణంగా సాగుతుందా అంటే అది లేదు. నిత్య పర్యవేక్షణ చేసి ఆదిలోనే అక్రమ నిర్మాణాన్ని అడ్డుకట్ట వేయాల్సిన వార్డ్ ప్లానింగ్ అధికారిణి అమీనా తనకు సంబంధమే లేదన్నట్లుగా చేతులు దులుపుకోవడం మరో విశేషం. ఎక్కడైనా నిబంధనలు అతిక్రమించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునే అధికారం వార్డు ప్లానర్లకు ఉంటుంది. అవసరం అనుకుంటే ఆ నిర్మాణాన్ని ఆదిలోనే అడ్డుకట్ట వేయొచ్చు. అయితే అదేమీ జరగడం లేదు. ఒత్తిళ్లు అంటూ పలువురి పేర్లను ప్రస్తావిస్తూ దాటవేయడం ఇక్కడి మరో విశేషం. ఈ తాత్కాలిక నిర్మాణానికి ఆనుకుని పక్కనే ఓ పాఠశాల కూడా ఉంది. ఈ నిర్మాణంలోని ఇనుప తీర్లకు అనుకొని బరువు తక్కువ పెల్లతో పై పైన జరుగుతున్న నిర్మాణం ఎప్పటికైనా ప్రమాదమే అన్నది ఉదాహరణకు ( కళ్యాణదుర్గం రోడ్డులోని జూడో తాత్కాలిక భవన నిర్మాణం ఇటీవల గాలివానకు ఒక వైపు కూలిన విషయం తెలిసిందే, అయితే ఆ నిమిషానికి ఎవరు పక్కన లేకపోవడం వల్ల పెద్ద ప్రమాదం తప్పింది) అయితే ఇక్కడ పరిస్థితి మరోలా ఉంది పక్కనే పాఠశాల ఉండడం, అది కూడా ఎలాంటి సెట్ బ్యాక్స్,డివియేషన్, వాహనాల పార్కింగ్ కు స్థలం



వదలకుండా యదేచ్ఛగా సెలవు దినాల్లో చక చక పనులు సాగుతూ ఉండడం మరో విశేషం.

**ఏదైనా జరిగితే బాధ్యులెవరు!?** ప్లానింగ్ నిబంధనలకు విరుద్ధంగా తాత్కాలికమంటూ సాగుతున్న ఈ లీజు భవన నిర్మాణం కళ్ళతో చూసిన ఎవరికైనా సరే ప్రమాదం అనిపించక తప్పదు. సరే ఆ తాత్కాలిక భవన నిర్మాణం వల్ల అనుకోని సంఘటన ఏదైనా జరిగితే బాధ్యత ఎవరు వహిస్తారు, స్థానిక వార్డు ప్లానరా, లేక ఆమె పైనున్న అధికారులా, లేక అన్నీ తెలిసి మౌనంగా ఉన్నవారిపైఉన్నతాధికారులా, లేక ప్రత్యేక అధికారి అయినకలెక్టరా అయితే జరగబోయే ప్రమాదానికి వీరిలో ఎవరు బాధ్యత వహిస్తారు అన్నదానిపైనే ప్రస్తుతం నగరంలో సర్వత్ర చర్చ నడుస్తుంది. ప్లానింగ్ నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న ఇలాంటి ప్రమాదం పొంచి ఉన్న తాత్కాలిక నిర్మాణాలను ఆదిలోనే ఉన్నత అధికార "పాలకులు అడ్డుకట్ట వేయాలని పలువురు కోరుతున్నారు.

# కనిగిరి మండలంలో వాల్మీకి స్మశాన స్థలం వాల్మీకులకే కేటాయించాలి

మొదటిపేజీ తరువాయి...

వారు మాట్లాడుతూ గత బ్రిటిష్ ప్రభుత్వం నుండి ఇప్పటివరకు వంద సంవత్సరాలు పైగా వాల్మీకుల స్మశాన స్థలంగా వాడబడేది. అలనాడు ఐదు ఎకరాల 36 సెంట్లు భూమిని ఇనాం భూమిగా వాల్మీకులకు ఇవ్వడం జరిగింది. అప్పటినుంచి ఆ భూమి ని స్మశానానికి వాల్మీకులు వాడుకునేవారు. కానీ ఎన్నో ఏళ్లుగా స్మశానంగా ఉన్న ఈ భూమి కి దగ్గరగా హైవే మంజూరు కావడంతో ఈ భూమి విలువ అమాంతంగా పెరిగింది. దీనిని ఎలాగైనా స్వాధీనం చేసుకోవాలని నాగార్జున రెడ్డి, భాస్కర్ రెడ్డి పేర్లు మీద 1బి ఆన్లైన్ చేయించుకోవడం జరిగింది.గత మూడు రోజుల క్రితం బోయపాలెంకు చెందిన వాల్మీకి ఆడబిడ్డ బోయ అంజనమ్మ అకాల మృతి చెందడంతో ఆమె మృతదేహాన్ని తాపం చేసేందుకు బంధువులు, వాల్మీకి కులం నాయకులుతీసుకెళ్లగామేముఆన్లైన్ చేసుకున్నామని కొందరు అక్కడకు చేరుకొని పోలీస్ సిబ్బందితో, స్థానిక మున్సిపాలిటీ, రెవెన్యూ వారితో కలిసి అడ్డుకోవడం జరిగింది. ప్రజాస్వామ్యంలో మనదేశంలో ఉగాది రోజున ఇటువంటి దారుణం జరగడం హిందువుల మనోభావాలు దెబ్బతీయడమే గాక, వాల్మీకులను అన్ని విధాల ప్రభుత్వాలు అణగదొక్కడమే ధ్యేయంగా పనిచేస్తున్నాయన్నారు. బోయ అంజనమ్మ మృతదేహాన్ని పగలు, రాత్రి స్మశానం బయటే ఉంచడం జరిగింది. మరుసటి రోజు ఉదయం స్థానిక మున్సిపాలిటీ , పోలీస్, రెవెన్యూ సిబ్బంది అందరూ కలిసి వేరొక స్మశాన వాటికలో దౌర్జన్యంగా తాపం చేయడం జరిగింది. ఎంత దారుణమైన విషయం నల్ల దొరల పాలనలో ఇటువంటి దౌర్జన్యమా! బడుగు బలహీన వర్గాలకు స్వేచ్ఛ స్వతంత్రాలు ఎక్కడ. ఈ విషయం పైన రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు స్పందించాలి. వాల్మీకులకు న్యాయం జరగాలి. స్మశాన వాటిక స్థలం తిరిగి వాల్మీకులకు అప్పజెప్పాలి.ఆన్లైన్ చేసుకున్న వారు గత మూడు రోజుల క్రితం వాల్మీకుల స్మశాన స్థలం లోకి వెళ్లి జెసిబిలతో సమాధులను పెకలించిఅందులోఉన్నఅస్తిపంజరాలను దగ్గరలోని చెరువుకి తరలించడం చాలా బాధాకరం. అడ్డుకున్న వాల్మీకులను రాజకీయ అండదండలతో పక్కకు ఈడ్చి వేయడం చాలా శోచనీయమన్నారు. ఈ సమస్యపైన రాష్ట్ర హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ వేయబో తున్నాము అన్నారు.అదేవిధంగా హ్యూమన్ రైట్స్ కువెళ్తామన్నారు.కావున రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యపైన స్పందించి వాల్మీకుల స్మశాన స్థలం ను తిరిగి వాల్మీకులకు చెందేలా చర్యలు తీసుకోవాల న్నారు. ఈ సమావేశంలో వాల్మీకి సంఘం సీనియర్ నాయకుడు గుత్తి శ్రీధర్, రాష్ట్రీయ వాల్మీకి ధర్మ సమాజ్ జాతీయ కార్యదర్శి బుటారి అరుణ్ కుమార్, బహుజన యువసేన రాష్ట్ర అధ్యక్షుడు లాయర్ చంద్ర చర్ల హరి, భారతీయ అంబేద్కర్ మిషన్ జాతీయ కార్యదర్శి వాల్మీకి గోపాల్, జాతీయ అంబేద్కర్ మిషన్ జిల్లా అధ్యక్షుడు హక్కులప్ప, భారతీయ అంబేద్కర్ మిషన్ జిల్లా కార్యదర్శి రామకృష్ణ తదితర సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి

### ప్రధాన రాజకీయ పార్టీల చిత్తశుద్ధిపై బీఎస్పీ ప్రశ్నలు

**అనంతపురం మార్చి 25 మనం న్యూస్ :** దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలనే డిమాండ్‌పై బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింధనూరు నాగరాజు ఘాటుగా స్పందించారు. సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పుపై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ, రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీలైన టీడీపీ, వైసీపీ మరియు జనసేన దళిత క్రైస్తవుల ప్రయోజనాల కోసం చిత్తశుద్ధితో పోరాడాలని పిలుపునిచ్చారు.ప్రసంగంలోని ప్రధానాంశాలు.. 1. సుప్రీంకోర్టు తీర్పు రాజ్యాంగ విరుద్ధం దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదాను నిరాకరిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అత్యంత అన్యాయమని, బాధాకరమని పేర్కొన్నారు.కేవలం మతం మారినంత మాత్రాన ఒక వ్యక్తి ఎదుర్కొనే సామాజిక వివక్ష లేదా అతని కులం మాయమైపోదని, సమాజం చూసే దృక్పథం అలాగే కొనసాగుతుందని వాదించారు.రాజ్యాంగంలోని ఆర్టికల్ 15 ప్రకారం మతం వ్యక్తిగత విశ్వాసమని, మతం ఆధారంగా పౌరుల హక్కులను నిరాకరించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని స్పష్టం చేశారు. 2. అట్రాసిటీ యాక్ట్ అమలుపై ఆందోళన రాష్ట్రంలో మతం మారిన దళిత క్రైస్తవులపై కూడా కులం పేరుతో దాడులు, అత్యాచారాలు యథేచ్ఛగా జరుగుతున్నాయని ఆవేదనవ్యక్తంచేశారు. వీరికి ఎస్సీ అట్రాసిటీ యాక్ట్ రక్షణ కల్పించకపోతే భవిష్యత్తులో ఈ దాడులు మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. 3. రాజకీయ పక్షాల ద్వంద్వ వైఖరిపై విమర్శలు గత ఎన్నికల్లో దళిత క్రైస్తవుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన నాయకులు ఇప్పుడు వారి హక్కుల కోసం కేంద్రాన్ని ప్రశ్నించడం లేదని విమర్శించారు.ప్రస్తుత ప్రభుత్వం వెంటనే సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలని డిమాండ్ చేశారు.దళితులకు జరుగుతున్న అన్యాయంలో కొన్ని జాతీయ పార్టీలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, ప్రాంతీయ పార్టీలు పరోక్షంగా సహకరిస్తున్నాయని ఆరోపించారు. 4. బీఎస్పీ డిమాండ్లు 1956లో సిక్కులకు, 1990లో బౌద్ధులకు కల్పించిన విధంగా దళిత క్రైస్తవులకు కూడా ఎస్సీ హోదా కల్పించేలా తక్షణమే రాజ్యాంగ



సవరణ చేయాలి.రాష్ట్రంలోని అన్ని రాజకీయ నాయకులు, ఎంపీలు ఏకతాటిపైకి వచ్చి ప్రధాన మంత్రిరాష్ట్రపతికి అధికారిక లేఖలు రాయాలి. సమస్య పరిష్కారం కాకపోతే బీఎస్పీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని చిందనూరు నాగరాజు హెచ్చరించారు.

# ఆర్డిటి స్వచ్ఛంద సంస్థకు అండగా కూటమి ప్రభుత్వం

▪ ఎఫ్‌సిఆర్ఏ రెన్యువల్‌కు మంత్రి నారా లోకేష్ బాబు కృషి ఎంతో అమోఘం ▪ ఎమ్మెల్యే టిడిపి జిల్లా అధ్యక్షుడు ఎం ఎస్ రాజు





**మడకశిర,మార్చి 25,మనంన్యూస్:** రూరల్ డెవలప్ మెంట్ ట్రస్ట్(ఆర్‌డిటి) స్వచ్ఛంద సేవాట్రస్ట్ కు కూటమి ప్రభుత్వం అండగా నిలిచిందని ఎమ్మెల్యే,టిడిపి జిల్లా అధ్యక్షుడు ఎంఎస్ రాజు తెలిపారు.ఆర్‌డిటికి కేంద్ర హోం శాఖ ఎఫ్‌సిఆర్‌ఏ ను రెన్యూవల్ చేయడం పట్ల కేంద్ర,రాష్ట్ర పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేసేందుకు మడకశిర పట్టణంలో బుధవారం కృతజ్ఞతా ర్యాలీ నిర్వహించారు.ఎమ్మెల్యేతో పాటు,మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి,టిడిపి రాష్ట్ర కార్యదర్శి,బాలల పరిరక్షణ కమిషన్ బోర్డు సభ్యులు డాక్టర్ శ్రీనివాస్ మూర్తి,రాష్ట్ర కుంచిటి వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ ఎన్.లక్ష్మీ నారాయణ తదితరులు టిడిపి,జనసేన, బిజెపి శ్రేణులు కలసి పట్టణంలోని వాల్మీకి మహర్షి సర్కిల్ నుంచి వై ఎస్‌ఆర్ సర్కిల్ వరకు ప్లే కార్డులు చేత బట్టి ఆర్‌డిటి,కూటమి ప్రభుత్వానికి అనుకూలంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూయువగళశీ పాదయాత్రలో నారా లోకేష్ బాబు ఇచ్చినటువంటి హామీని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్డిటి సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయించినటువంటి ఘనత మంత్రి నారా లోకేష్ బాబుకి దక్కిందన్నారు. గతంలో ఆర్‌డిటి సంస్థను పట్టించుకోకుండా మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డి నిన్నటి రోజు ఆర్‌డిటికి అంతా తామే చేసినట్లు ట్వీట్ చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు.యువగళశీ పాదయాత్రలో నారా లోకేష్ బాబు స్పష్టమైన హామీ ఇవ్వడం, అదే విధంగా అప్పటి ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడు కూడా హామీ ఇవ్వడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో వైసిపి పార్టీ ముఖ్యమంత్రితో సహా గత వైసిపి పాలకులు ఎవరు కూడా ఆర్డిటి సంస్థను పట్టించుకోకుండా ఆర్డిటి సంస్థను నిర్లక్ష్యం చేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 20 నెలల్లో అనేకసార్లు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఆర్డిటి సంస్థ సమస్యను పరిష్కరించినందుకు ముఖ్యంగా ఈ సమస్య పేద ప్రజల సమస్య తన సమస్యగా భావించి అనేకసార్లు కేంద్ర ప్రభుత్వం పెద్దలతో చర్చించి ఎఫ్‌సిఆర్‌ఏ రెన్యూవల్ చేయడానికి ప్రధాన కారణం మన యువ నేత, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబునే కారణమన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి అనంతపురము జిల్లా యావన్మంది ప్రజల తరపున లోకేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. అదేవిధంగా ముఖ్యమంత్రినారాచంద్రబాబు నాయుడు, ప్రధానమంత్రి మోడీ, హోం శాఖ మంత్రి అమీషా,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు కూడా వారు కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ రోజు నుండి ఆర్డిటి సేవలు యధావిధిగా కొనసాగుతాయన్నారు. గత 50 సంవత్సరాలు నుండి ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఆర్డిటి సంస్థ అనేక సేవా కార్యక్రమాలు చేపట్టిందని విద్య, వైద్యం, పేదలకు పక్కా ఇల్లు, రైతులకు వ్యవసాయ పరికరాలు, కూలీలకు అనేక రంగాల్లో ఉపాధి, జిల్లా వ్యాప్తంగా కుల మతాలకు అతీతంగా సేవలు అందించినటువంటి ఆర్‌డిటి సంస్థ నని ఆ సంస్థ సేవలను వారు కొనియాడారు. ఆర్‌డిటి సంస్థకు కూటమి ప్రభుత్వం, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లు అండగా ఉంటామని వారు స్పష్టంచేసారు. 2022 నుంచి ఆర్‌డిటి సంస్థను ఏ రోజు పట్టించుకోని వైసిపి నాయకులు, జగన్మోహన్ రెడ్డి నిన్నటి రోజు ట్వీట్ చేయడం చాలా హాస్యాస్పదంగా ఉందన్నారు. 2022 సంవత్సరం నుంచి ఆర్‌డిటికి ఉన్నటువంటి సమస్యలను ఏ ఒక్కరోజు కూడా వైసిపి నాయకులు కానీవారిఅధినేతజగన్మోహన్‌రెడ్డికాని పార్లమెంటులో కానీ పత్రిక సమావేశంలో కానీ ప్రధాన మంత్రి, హోం మంత్రిల దృష్టికి కానీ తీసుకు వెళ్లకుండా మాట్లాడకుండా ఈరోజు క్రెడిట్ మాదేనని చెప్పుకోవడం దయ్యాలు వేదాలు అల్లినట్లుందని,వారు ఏద్దేవా చేసారు.ఈరోజు ఆర్డిటి సంస్థ రెన్యువల్ చేయడానికి కేంద్ర ప్రభుత్వంతో చర్చించి మాట్లాడి ఆర్‌డిటి సంస్థకు ఎఫ్‌సిఆర్‌ఏ రెన్యువల్ చేయించిన ఘనత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబుకే దక్కిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ బిఎస్ గురుమూర్తి, ఐదు మండలాలకు చెందిన టిడిపి మండల కన్వీనర్లు, సింగల్ విండో అధ్యక్షులు ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు.మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్డిటికీ ఎఫ్‌సిఆర్ఏ పునరుద్ధరణ పట్ల హర్షం

– పేదల జీవితాలలో వెలుగు ఆర్టిటి

– రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు రంగేపల్లి గంగాధర



**సోమందేపల్లి టౌన్ మార్చి 25 మనంన్యూస్ :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత 50 ఏళ్లుగా అన్ని వర్గాల ప్రజలకు విశేష సేవలు అందిస్తున్న స్వచ్ఛంద సంస్థ ఆర్డిటి పునరుద్ధరణ ఎఫ్‌సి ఆర్ ఏ పట్ల రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు రంగేపల్లి గంగాధర హర్షం వెలిబుచ్చారు. స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ప్రజల జీవితాలలో గత ఐదుదశాబ్దాలుగాకీలకమైన పాత్ర పోషిస్తున్న ఆర్డిటి సేవలు ప్రజానీకానికి అందడం అత్యవసరమన్నారు. కేంద్ర ప్రభుత్వం ముందు చూపుతో పేదల జీవితాలలో వెలుగు నింపడానికి ముందుకు రావడం హర్షించదగ్గ విషయం అన్నారు. నిరుపేద పిల్లల విద్య, ఆర్థిక సాధికారత, ఉపాధి అవకాశాలు వైద్య సేవలు అందించడంతో ఆర్డిటి చేస్తున్న విశేష కృషి అభినందనీయమన్నారు. ప్రజలఆకాంక్షనునెరవేర్చిన కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలకుధన్యవాదాలు తెలియ జేశారు. అనేక దశాబ్దాలుగా సేవ స్ఫూర్తితో పనిచేస్తున్న అనై ఫెర్రర్,మంచు ఫెర్రర్, విశా ఫెర్రర్ తదితరులకు ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజల జీవితాలు కీలక భాగమైన ఆర్టిటి సేవలు యధావిధిగా మున్ముందు కొనసాగుతాయని పేర్కొన్నారు.

# హిందూపురంలో నూతన గృహ ప్రవేశంనకు హాజరు

ప్రముఖ శుభ వాస్తు పండిత్ ధనుంజయ స్వామి దంపతులు



**మడకశిర,మార్చి 25,మనంన్యూస్:** హిందూపురం పట్టణంలో ఓ కుటుంబం వారు నూతనంగా నిర్మించుకున్న గృహ ప్రవేశం కార్యక్రమానికి మడకశిర పట్టణ సమీపంలో ఉన్న భూమానంద ఆశ్రమం వ్యవస్థాపకులు ,ప్రముఖ శుభ వాస్తు పండిత్ చందక చర్ల ధనుశీజయ స్వామి దంపతులు హాజరయ్యారు.ఈ సందర్బంగా వారు ప్రత్యేక పూజలో పాల్గొని మహా మంగళ హారతి తీర్థ ప్రసాదం స్వీకరించారు.కొత్తగాఇల్లు నిర్మించుకున్న కుటుంబసభ్యులకుశుభాకాంక్షలుతెలియజేశారు.నిండుమనసుతో ఆశీర్వదించారు. ప్రముఖ వాస్తు పండిత్ ధనుంజయ స్వామి వారి వాస్తు స్కెచ్ మేరకు తాము కొత్తగా నిర్మించుకున్న గృహ ప్రవేశం కార్యక్రమానికి తమ ఆహ్వానం మన్నించి హాజరైన స్వామి దంపతులకు వారు శాలువా కప్పి పూల మాలలు వేసిఘనంగాసన్మానించారు.అదేవిదంగా వారుచిరుకానుకగానూతన వస్త్రాలను బహుకరించారు.ఈ కార్యక్రమంలో స్వామీజీ శిష్య బృందం పాల్గొన్నారు.



# మడకశిర నగరపంచాయతీ ప్రత్యేక అధికారిగా ఆనంద్ కుమార్




**మడకశిర,మార్చి 25,మనంన్యూస్:** మడకశిర నగరపంచాయతీ ప్రత్యేక అధికారిగా మడకశిర రెవెన్యూ డివిజన్ ఇంచార్జి అధికారి ఆనంద్ కుమార్ బుధవారం తన బాధ్యతలను స్వీకరించారు.స్థానిక నగరపంచాయతీ కమిషనర్ పగడాల జగన్నాథ్,అసిస్టెంట్ ఇంజనీర్ మురళిధర్ తదితరులు సిబ్బంది కలసి ఆనంద్ కుమార్ కు ఘన స్వాగతం పలికారు.అనంతరం ప్రత్యేక అధికారిగా బాధ్యతలను చేపట్టారు. కార్యాలయంలోని అధికారులు, సిబ్బంది ఒక్కొక్కరే పరిచయం చేసుకున్నారు. కమిషనర్, ఏఇ, తదితరులు కలసి శాలువా కప్పి,పూలమాల వేసి ఘనంగా సన్మానించారు.ఈ సంద ర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ ప్రస్తుతం వేసవి ఎండలు జోరందుకుంటున్ననేపథ్యంలోనగరపంచాయతీ పరిధిలోని ఏఒక్క వార్డులలో కూడా తాగునీటి సమస్యలు తలెత్త కుండా ముందస్తు చర్యలు చెప్పట్టాలన్నారు.వీధి దీపాలు,పరిసరాలు పరిశుభ్రత తదితర వాటిపట్ల ప్రత్యేక దృష్టి పెట్టాల్సిందిగా అయన కమిషనర్, ఇంజనీర్, సానిటరీ అధికారులకు పలు సూచనలు,సలహాలు నిచ్చారు.ఈ కార్యక్రమంలో నగరపంచాయతీ అధికా రులు,మెప్మా సిఇఓ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వైసిపి అధినేత జగన్ రెడ్డిని కలిసిన వరికూటి కాటమయ్య

**నార్పల మార్చి 25 మనంన్యూస్ :** వైయస్సార్ సిపి అధినేత, మాజీముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్ రెడ్డిని వైసిపి జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి వరికూటికాటమయ్య బుధవారంమర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గ వ్యాప్తంగా వైసిపి శ్రేణులపై అక్రమ కేసులు, దౌర్జన్యాల గురించి మాజీ సీఎం జగన్‌రెడ్డికివివరించినట్టువరికూటికాటమయ్యతెలిపారు.మాజీసీఎం జగన్‌రెడ్డినికలవడానికిసహకారంఅందించినవైసీపీఎన్నారై విభాగంకోఆర్డినేటర్ ఆలూరుసాంబశివారెడ్డికివరికూటికాటమయ్యప్రత్యేకధన్యవాదములు తెలిపారు.



# జిల్లా ఏడిసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ లిఖిత వివాహంనకు ఆహ్వానం

– తండ్రి జిల్లా ఏడిసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ పామిడి వీరాంజనేయులు



**మడకశిర,మార్చి 25,మనంన్యూస్:** ఉమ్మడి అనంతపురము జిల్లా ఏడిసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ ఎం.లిఖిత శుభ వివాహం నకు మడకశిర మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామికి లిఖిత తండ్రి జిల్లా ఏడిసీసీ బ్యాంకు మాజీ చైర్మన్, వైసిపి నాయకుడు పామిడి వీరాంజనేయ పెళ్లి పాత్రికను అందించి ఆహ్వానించారు. మడకశిర పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ నివాసం చేరుకుని మర్యాదపూర్వకంగా కలసి తన కుమార్తె లిఖిత శుభ వివాహంనకుతమకుటుంబంసమేతంగా విచ్చేసి నూతన వధు వరులను దీవించాల్సిశీదిగా పెళ్లి పాత్రిక నందించి తప్పకుండా హాజరు కావాల్సి ందిగా జిల్లా ఏడిసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ వీరాంజనేయ ఆహ్వానించారు.ఈసందర్భంగాఅయన మాట్లాడుతూ మే నెల 8వ తేదీన తిరుమల తిరుపతి లోని ఆల్ ఇండియా ఆర్యవైశ్య సమాజ కళ్యాణ మండపంలో జరుగు తన కుమార్తె వివా హానికి హాజరు కావాలన్నారు.ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షుడు తలారి సతీష్ కుమార్, మడకశిర మాజీ కౌన్సిలర్ కుమారుడు అంజన్‌యాదవ్, ఎస్సీ సెల్ విభాగం కార్యదర్శి మంజునాథ్ పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డికు సన్మానం



**ధర్మవరం అర్బన్ మార్చ్ 25 మనంన్యూస్ :** రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శిగా నీలకాంటాపురం తిప్పేస్వామి ఎన్నికైన సందర్భంగా ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని కలిసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం స్టేట్ ఎస్సీ సెల్ కార్యదర్శి ఎమ్.చౌడప్ప, స్టేట్ ఎస్టీ సెల్ జాయింట్ సెక్రెటరీ దేవరకొండ రమేష్,ధర్మవరం పట్టణ ఎస్.ఎస్సి సెల్ అధ్యక్షులు నరసింహులు,సాకేరాంగోపాల్‌రామాంజనేయులు,మడకశిర తాలూకా క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షులు నరసింహ,ధర్మవరం ఎక్స్ కౌన్సిలర్ గజ్జలశివ, 19వవార్డు ఇన్చార్జ్‌కృష్ణమూర్తి, మడకశిరపట్టణఎస్సీసెల్‌నాయకులు నరసింహులు,గ్రామపంచాయతీఉపాధ్యక్షులుఓబులేష్,గౌడన్నహళ్లిజి.ఆర్ నారాయణ రైతు విభాగ అధ్యక్షులు, వైయస్ వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 10వ తరగతి పరీక్ష కేంద్రం తనిఖీ

– తహసీల్దార్ శ్రీధర్




**గుడిబండ,మార్చి 25,మనంన్యూస్:** మండల కేంద్రమైన గుడిబండలో జరుగుతున్న 10వ తరగతి పబ్లిక్ పరీక్ష కేంద్రంను బుధవారం స్థానిక తహసీల్దార్ సందర్శించి తనిఖీ చేశారు.గుడిబండలోని శ్రీ రవీంద్ర విద్యనికేతన్‌పాఠశాలలోనిపరీక్షకేంద్రంను అయన పరిశీలించారు.విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు నిర్వహించాలన్నారు.పోలీస్ పహార,వైద్య ఆరోగ్య సేవలను అయన స్వయానా పరిశీలించారు.విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు వ్రాస్తుండటం పట్ల అయన సంతృప్తి వ్యక్తం చేసారు.

## రాప్తాడులో చలివేంద్రం ప్రారంభం



**రాప్తాడు, మార్చి 25,మనంన్యూస్:** రాప్తాడు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో అధికారులు చలివేంద్రం ప్రారంభించారు. ఎంపీడీవో విజయ లక్ష్మి మాట్లాడుతూ వేసవిలో కార్యాలయాలకు వచ్చే ప్రజలకు తాగు నీరుఅందుబాటులో ఉంచాలని కార్యాలయ ఆవరణంలో చలివేంద్రం ఏర్పాటు చేశామన్నారు. స్థానికులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన కలెక్టర్



**ధర్మవరం అర్బన్ మార్చ్ 25, మనంన్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ధర్మవరం పట్టణంలోని మార్కెట్ యార్డులో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోడౌన్ పరిసరాలనువారు పరిశీలించారు. అనంతరం భద్రత, గోడానికి వేసిన తాళాల సీజ్ విధానం తదితర వాటిని వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధుల నడుమ పరిశీలించారు. అనంతరం గోడౌన్ భద్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని, భద్రతను మరింత కట్టుదిట్టం చేయాలని అధికారులకు సూచించారు. తిరిగి రాజకీయ ప్రతినిధుల సమక్షంలో గోడౌన్ సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సూర్యనారాయణ రెడ్డి, తాసిల్దార్ సురేష్ బాబు, కమిషనర్ వెంకటరమణయ్య,రెవెన్యూసిబ్బంది, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## దీర్ఘ కాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ఎస్.ఎస్.సి స్పాట్ విధులు మినహాయించాలి

– ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఎన్.రమణారెడ్డి



**అనంతపురం, మార్చి 25, మనంన్యూస్ :** దీర్ఘ కాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ఎస్.ఎస్.సి స్పాట్ విధులు మినహాయించాలని ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఎన్.రమణారెడ్డి కోరారు. బుధవారం జిల్లా విద్యాశాఖాధి కారి ఎం.ప్రసాద్ బాబు, ఎడి మునీర్ ఖాన్, శ్రీనివాసులుని ఎస్టీయు జిల్లా శాఖపక్షాన కలిసి క్రింది పరిష్కరించాలని కోరారు.ఈ సందర్భంగా ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఎన్.రమణారెడ్డి మాట్లాడుతూ.. ఎస్.ఎస్.సీ స్పాట్ వాల్యుయేషన్ కు దీర్ఘ కాలిక వ్యాధులతో ఇబ్బంది పడుతున్న వారిని, చంటి పిల్లల తల్లులను, చైల్డ్ కేర్‌లీవ్‌లోఉన్నవారిని,గుండెసంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారిని, క్యాన్సర్ వ్యాధితో బాధ పడుతున్న వారిని, నరాల జబ్బులు, కంటి జబ్బులతో బాధ పడుతున్న వారిని, ఇతర ఆరోగ్య కారణాలతో బాధ పడుతున్న వారిజాబితా ముందుగా తెప్పించుకొని ఎస్.ఎస్.సీ స్పాట్ వాల్యుయేషన్ కు మినహాయించాలి. వివిధ డిఎస్సీలలో రిక్రూట్ కాబడి ఇంతవరకు రెగ్యు లరైజేషన్ లిస్టులు విడుదల చేయని డిఎస్సీల జాబితా రెగ్యులర్ చేసి లిస్టులు విడుదల చేయాలి. గత ఎస్ఎస్ సీ స్పాట్ వాల్యుయేషన్‌లో పాల్గొని ఇంతవరకు విడుదల చేయని స్పాట్ వాల్యుయేషన్ రెమ్యు నరేషన్ అమౌంట్ రిలీజ్ చేయాలి. పదవ తరగతి వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక లోరెండవ శని వారం, ఆదివారాలలో పాల్గొన్న ఉపాధ్యాయు లకు లీవ్ యాప్‌లో సిసిఎల్ లు పొం దుపరచుటకు ప్రధానోపాధ్యాయులకు ఉత్తర్వులు ఇవ్వాలని ఎస్టీయు జిల్లా అధ్యక్షుడు ఎన్.రమణా రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.రామాంజ నేయులు ఆధ్వర్యంలోవినతిపత్రంఅందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి జి.సూర్యుడు,రాష్ట్రఆర్థికకమిటీమెంబర్ వి.రాజశేఖర్ జిల్లా ఆర్థిక కార్యదర్శి జి.మల్లికార్జున రాష్ట్ర కౌన్సిలర్ ఎస్.సురేష్ బాబు, ఎ.నాగభూషణ, జిల్లా నాయకులు సుధాకర్, మురళీ కృష్ణ, డేనియేలు, జి.నారాయణస్వామి, బాబ్జీ నాయక్, మహేష్ రెడ్డి, మల్లిఖార్జున, శ్రీనివాసులు రామకృష్ణ, నాగరాజు నాయక్, విష్ణు వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# హంపాపురంలో రెట్టింపు అభివృద్ధి

- రూ.3కోట్లతో నిర్మాణం పనులు
- ఎమ్మెల్యే పరిటాల సునీత అభివృద్ధికి కృషి



**రాప్తాడు,మార్చి 25, మనంన్యూస్:** రాప్తాడు మండలం హంపాపురం గ్రామంలో అభివృద్ధి పనులు రెట్టింపు చేయించడంతో నివాసాల నడుమ సిమెంటు దారులు, తారు రోడ్లు, తాగు నీటిసౌకర్యం, ఆలయాల నడుమ అభివృద్ధి పనులు చేయించడంతో స్థానికులకు సౌకర్యం ఏర్పడింది. హంపాపురం గ్రామం నుంచి కందుకూరు రోడ్డు వరకు రూ. కోటి రూపాయలతో తారు రోడ్డు, నిర్మిస్తున్నారు. స్థానిక ఆంజనేయస్వామి ఆలయం వరకు రూ.50 లక్షలతో సిమెంటు దారులు, ఆలయానికి ఇరువైపులా అభివృద్ధి, గ్రామంలో నుంచి స్మశానానికి వెళ్లే దారిలో రూ. 50 లక్షలతో సిమెంట్ దారులు, తాగునీటి కోసం బీసీ వసతి గృహం ముందర రూ. 3 లక్షలతో నీటి బోరు, పైపులు అమర్చి స్థానికులకు నీటిని సరఫరా చేస్తున్నారు. గ్రామంలో నుంచి వ్యవసాయాన్ని పొలాలకు వెళ్లే దారులకు మరమ్మతు పనులు రూ. 50 లక్షలతో, రూ.30 లక్షలతో మరిన్ని అభివృద్ధి పనులు చేయించి అందుబాటులోకి తీసుకొస్తున్నారు. గ్రామంలో ఎమ్మెల్యే పరిటాల సునీత హాజరైనప్పుడు ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో స్థానికులు అభినందిస్తున్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు నంబూరి ఫతాప్, చౌదరి, మధు చౌదరి, జానకొండ ప్రసాద్,మోదుపల్లి అమర్నాథ్, ఆదినారాయణ, బాలగుండ కాటమయ్య, జానగాని వీరన్న, మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంలోనే ఎమ్మెల్యే పరిటాల సునీత, మండల ఇంచార్జ్ ధర్మవరపు మురళి ఆధ్వర్యంలో గ్రామంలో అభివృద్ధి పనులు చేయించడంతో ముందడుగు వేయడానికి సాధ్యమవు తుందన్నారు. రాబోయే ఎన్నిక రోజుల్లో మరిన్ని అభివృద్ధి అందుబాటులోకి తీసుకు వస్తామన్నారు.



## ఏపీ సిపిఎస్ మహా సంకల్ప గర్జన పోస్టర్ల విడుదల

మండల నూతన కార్యవర్గం ఎన్నిక



**సోమందేపల్లిటౌన్ మార్చి 25 మనంన్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో మహా సంకల్ప గర్జన పోస్టర్లను ఉపాధ్యాయులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సోమందేపల్లి మండల నూతన కార్యవర్గం ఎంపిక చేపట్టారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నీలం అశోక్, హరి ప్రసాద్ అధ్యక్షతన కమిటీ ప్రకటన జరిగింది. ఏకగ్రీవంగా ప్రకటించిన నూతన కార్యవర్గంలో గౌరవ అధ్యక్షునిగా రమేష్, అధ్యక్షునిగా నరసింహ మూర్తి, ప్రధాన కార్యదర్శిగా అంజి నాయక్, ట్రీజరర్‌గా గంటా హరీష్, మహిళా అధ్యక్షురాలిగా రేష్మ, మహిళా ప్రధాన కార్యదర్శి గా ఉష, అదనపు ప్రధాన కార్యదర్శిగా ఉలవల నాగరాజు, గౌరవ సలహాదారునిగా మనోహర్, మండల ఆర్గనైజింగ్ సెక్రటరీగా చంద్ర, జిల్లకౌన్సిలర్లుగా గణేష్ కుమార్, అభిరామ్, విజయలక్ష్మి, కస్తూరి, యోగేష్ మండల ఉపాధ్యక్షులుగా శ్రీకాంత్, వేణుగోపాల్ రెడ్డి,రామాంజనేయులు, సురేష్ మండల కార్యదర్శులుగా శ్రీనివాసులు ,కాలయ్య ,వినయ్ గిరీష్ ,చౌడేశ్వరిలు నూతనంగా మండల బాధ్యతలు తీసుకున్నారు. జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు నీలం అశోక్, హరి మరియు స్టేట్ కౌన్సిలర్ రంగేష్ కుమార్‌లు మాట్లాడుతూ మే1వ తేదీ అనగా మేడే ( కార్మిక దినోత్సవం ) సందర్భంగా పాత పెన్షన్ సాధన కొరకు కడప నడిబొడ్డున జరగనున్న మహా సంకల్ప గర్జనకు ప్రతి సిపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులు పాల్గొనాలని, ప్రభుత్వం సీపీఎస్ రద్దు చేయకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని, ఒక సంవత్సరంలో సీ పీ ఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులకు మంచి పరిష్కారం చూపిస్తామన్న సిఎం చంద్రబాబు నాయుడు డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ మంత్రి లోకేష్ గుర్తు చేయడానికి కడపలో మహా సంకల్ప గర్జన కార్యక్రమం చేస్తున్నట్టు తెలియజేసారు. ఇటీవల సచివాలయ ఉద్యోగులపై ప్రభుత్వ అధికారుల నిరంకుశ వైఖరిని తప్పుపడుతూ మంగళవారం తిరుపతిలో సచివాలయ ఉద్యోగపై జరిగిన భౌతిక దాడిని సిపిఎస్ ఉద్యోగులందరూ ముకుమ్మడిగా ఖండిస్తున్నామని , ఇందుకు కారణమైన వారిని ప్రభుత్వం వెంటనే శిక్షించకపోతే ఉద్యమించడానికి కూడా వెనకాడబోమని తెలియజేశారు. అలాగే సంఘంలోకి కొత్తగా సచివాలయం ఉద్యోగులు కూడా కలవడం , సిపిఎస్ బాధిత ఉద్యోగుల సంఖ్యా బలం పెరగడం ఉద్యమానికి మరింత పోరాటం ఇస్తుందని తెలియజేశారు. ఈ మహా సంకల్ప గర్జనకు అన్ని ప్రభుత్వ శాఖల సిపిఎస్ ఉద్యోగులందరూ పెద్ద మొత్తంలో తరలిరావాలని తెలియజేస్తూ అందుకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. అనంతరం ఉపాధ్యాయ రాష్ట్రస్థాయి లీప్ క్రికెట్ టోర్నమెంట్ విజేత జట్టు సభ్యుడు నీలం అశోక్‌ను సభ్యులందరి సమక్షంలో ఘనంగా సన్మానించడంజరిగింది.కార్యక్రమంలో పెనుకొండ అధ్యక్షుడు చంద్ర, గోరంట్ల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నాగేంద్ర, బాలకృష్ణ , స్థానిక మండల మాజీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సజ్జరాయప్ప, శ్రీనివాసులు ,గురుచైతన్య ఉపాధ్యాయ సంఘం గోరంట్లప్రధానకార్యదర్శిశేషాద్రి, ప్రధాన కార్యదర్శి రవీంద్ర , సచివాలయం డిపార్ట్మెంట్ నుండి నవీన్, శ్రీకాంత్, రంజిత,తేజస్విని, బాలాజీ నాయక్, మహేష్, నరేష్, వికాస్ నాయక్, జయశంకర్ రెడ్డి మరియు సీనియర్ ఉపాధ్యాయులు జవ్వాజి నాగరాజు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబుతోనే అన్ని ప్రాంతాల అభివృద్ధి సాధ్యం



- ఉత్తరాంధ్రలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు రాష్ట్రానికే గర్వ కారణం
- ఇది పారిశ్రామిక ప్రగతిని సూచిస్తోందన్న ఎమ్మెల్యే పరిటాల సునీత
- రాయలసీమలోనూ ఈ తరహా పరిశ్రమలు ఏర్పాటు కావాలని ఆకాంక్ష

**రాప్తాడు, మార్చి 25, మనంన్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే అన్ని ప్రాంతాల అభివృద్ధి సాధ్యమని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనకాపల్లి జిల్లాలో ఆర్సెలార్ మిట్టల్ - నిప్పాన్ స్టీల్ సంయుక్తంగా ఏర్పాటు చేస్తున్న భారీ స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన జరగడంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. ప్రపంచంలోనే ప్రఖాత సంస్థలు ఏపీకి రావడం.. ఇక్కడి పారిశ్రామిక ప్రగతిని సూచిస్తోందని ఆమె అభిప్రాయపడ్డారు. దేశంలోనే అతిపెద్ద గ్రీన్ ఫీల్డ్ స్టీల్ ప్రాజెక్టులలో ఒకటైన ఈ ప్రాజెక్ట్ సుమారు రూ.1,35,964 కోట్లకు పైగా పెట్టుబడితో అతిపెద్ద ఉక్కు కర్మాగారాన్ని నిర్మించబోతుండటం రాష్ట్రానికే గర్వ కారణమన్నారు. దీని వలన లక్షకు పైగా ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ అవకాశాలు వచ్చే అవకాశం ఉందన్నారు. వెనుకబడిన ఉత్తరాంధ్రలో యువతకు భారీ స్థాయిలో ఉపాధి లభిస్తుందన్నారు. ఈప్రాజెక్టురాకతో ఉత్తరాంధ్ర ఇండస్ట్రియల్ హబ్ గా అభివృద్ధి చెందుతోంది. పోర్ట్ కనెక్టివిటీ, రహదారి, రైల్వే సదుపాయాలు మెరుగుపడి లాజిస్టిక్స్ రంగం బలోపేతం అవుతుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఎవరైనా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలంటేనే భయపడే పరిస్థితి ఉండేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ చొరవతో పెద్దఎత్తునపరిశ్రమలు వస్తున్నాయన్నారు. ప్రపంచ స్థాయి కంపెనీలు ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తున్నాయంటే అది వారిద్దరి కృషి వలనేన న్నారు. మరో వైపు రాయలసీమ ప్రాంతంలో కూడా ఇలాంటి పరిశ్రమలు తీసుకొస్తే.. మా ప్రాంత యువతకు ప్రయోజనం కల్గుతుందన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో కియా లాంటి పరిశ్రమలు స్థాపించారని.. ఇప్పుడు కూడా అలాంటి అంతర్జాతీయ కంపెనీలను తీసుకుని రావాలని ఎమ్మెల్యే సునీత ముఖ్యమంత్రి చంద్రబాబును కోరారు...

# రైల్వే సీఐ భార్య ఆత్మహత్య...!


- భార్యాభర్తల వాగ్వాదం.. క్షణికావేశంలో బలన్మరణం
- మృతురాలు అన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు



**ధర్మవరం అర్బన్ మార్చ్ 25, మనం న్యూస్:** నిండు నూరేళ్ల జీవితాన్ని గడపాల్సిన భార్య భర్తలు మధ్య రగిలిన గొడవ వల్ల క్షణికావేశంలో భార్య బలన్మరణం చేసుకొని తనువు చాలించినది. దీంతో ఆ కుటుంబంలో విషాదఛాయలు అలుము కున్నాయి. ధర్మవరం పట్టణం రైల్వే జి ఆర్ పి సీఐగా విధులు నిర్వహిస్తున్న అశోక్ కుమార్ భార్య చాముండేశ్వరి దేవి బుధవారం ఆత్మహత్య చేసుకుంది. టూ టౌన్ సీఐ రెడ్డప్ప వెల్లడించిన వివరాలు మేరకు... రైల్వే జి ఆర్ పి సీఐగా విధులు నిర్వహిస్తున్న అశోక్ కుమార్ శివరాం నగర్ లో నివాసముంటున్నారన్నారు. ఈ క్రమంలో భాగంగా విధులు ముగించుకుని ఇంటికెళ్లిన అనంతరం భార్య భర్తల మధ్య వాగ్వివాదం చోటు చేసుకున్నట్లు సీఐ తెలిపారు. వాగ్వివాదం చేసుకున్న అనంతరం సీఐ భార్య చాముండేశ్వరి దేవి, రైల్వే జి ఆర్ పి సీఐ వేర్వేరు గదుల్లో ఉన్నట్లు తెలుస్తుంది. ఆమెమనస్థాపానికి గురై క్షణికావేశంలో బెడ్ రూమ్ లోనే ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు సీఐ వెల్లడించారు. భర్త ఉదయం లేవగానే బెడ్ రూమ్ లోకి వెళ్లి చూడగానే భార్య ఆత్మహత్య చేసుకున్నట్లు చేసుకున్నట్లు చూసిన సంఘటననుభార్యసమీపబంధువులకు సమాచారాన్ని రైల్వే సీఐ తెలియజేశారు. ఆమెకు కుమార్తె వర్షిత అనంతపురంలోని సాయిబాబా డిగ్రీ కళాశాలలో డిగ్రీ చేస్తుంది. అదేవిధంగా కుమారుడు పునీత్ రామ్ పుట్టపర్తిలోనే సత్యసాయి కళాశాలలో ఇంటర్ద్వితీయసంవత్సరంవిద్యాభ్యాసం చేస్తున్నారు. మృతురాలను ధర్మవరం వైద్యశాలకు పోస్టుమాస్టర్‌కుతరలించారు. అనంతరం మృతు రాలు అన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకునిదర్యాప్తుచేపట్టినట్లుసిఐరెడ్డప్ప వెల్లడించారు.

# ఆర్‌డీటీకి ఎఫ్‌సీఆర్‌ఏ పునరుద్ధరణ పట్ల హర్షం

- సీఎం చంద్రబాబు మంత్రి లోకేష్ కృషి మరచిపోలేనిది
- రాష్ట్ర కుంచిటి వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ



**మడకశిర,మార్చి 25,మనంన్యూస్:** ఆర్ డి టీ స్వచ్ఛంద సేవా సంస్థకు ఎఫ్‌సిఆర్‌ఏ పునరుద్ధరణకు రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు,విద్య శాఖ మంత్రి నారా లోకేష్ బాబులు చేసిన కృషి హర్షించ దగ్గ విషయమని రాష్ట్ర కుంచిటి వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ ఎన్ లక్ష్మీ నారాయణ తెలిపారు. మడకశిర పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అయన మాట్లాడుతూఆర్‌డీటీ స్వచ్ఛంద సంస్థకు ఎఫ్‌సీ ఆర్‌ఏ పునరుద్ధరణ సాధ్యమైనందుకు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు , మంత్రి నారా లోకేష్, కృషి కారణమని అయన స్పష్టం చేసారు. రాయలసీమతో పాటు పలు ప్రాంతాల్లో ఆర్‌డీటీ సంస్థ నాలుగు దశాబ్దాలుగా విద్య, వైద్యం, క్రీడలు, దివ్యాంగుల అభ్యున్నతి, గృహనిర్మాణం, రైతుల అభివృద్ధి వంటి రంగాల్లో విశేష సేవలు అందించిందన్నారు. ఎఫ్‌సీఆర్‌ఏ రీన్యువల్ కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు పలుమార్లు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ,కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా లకు లేఖలు రాశారన్నారు. అదేవిదంగా రాష్ట్ర మంత్రి మంత్రి నారా లోకేష్ కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను కలిసి ఆర్‌డిటి సంస్థ సేవలను స్పష్టంగా వివరించడం జరిగిందన్నారు. వారి కృషి ఫలితంగానే నేడు కేంద్రం ఎఫ్‌సీఆర్‌ఏ పునరుద్ధరణకు ఆమోదం తెలిపిందన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కు కేంద్ర, రాష్ట్ర నాయకత్వానికి అయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ఎఫ్‌సీఆర్‌ఏ రద్దైన సమయంలో అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రెన్యువల్ కోసం ప్రయత్నించిన పాపాన పోలేదన్నారు. ప్రస్తుతం ఆ క్రెడిట్ తమదేనని చెప్పడం హాస్యాస్పదమన్నారు. ఆర్‌డీటీ సేవల కొనసాగింపుకు ఎవరు కృషి చేశారో ప్రజలకు బాగా తెలుసు నని చైర్మన్ లక్ష్మీనారాయణ స్పష్టం చేశారు. నేటి నుంచి ఉమ్మడి అనంతపురము జిల్లాలో యథావిధిగా పేదలకు ఆర్‌డిటి స్వచ్ఛంద సేవా సంస్థ సేవలు కొనసాగుతాయని చైర్మన్ తెలిపారు.

# సబ్ రిజిస్టర్ కార్యాలయంలో చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

**ధర్మవరం అర్బన్ మార్చి 25 మనం న్యూస్ :** పట్టణంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద చలివేంద్రం ఏర్పాటు అభినందనీయమని సబ్ రిజిస్ట్రార్ అధికారి తాయన్న తెలిపారు. ఈ సందర్భంగా వారు చలివేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుండి ఎంతోమంది ప్రజలు తమ పనుల నిమిత్తం వస్తారని, అటువంటి వారికి ఈ చలివేంద్రం దాహార్తిని తీర్చుతుందని తెలిపారు. ఇటువంటి చలివేంద్రం ఏర్పాటు పట్ల నిర్వాహకుల్ని వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో దస్తావేజు లేఖరులు పాల్గొన్నారు.





# బసవనపల్లి( వీరబొమ్మనహాళ్లి) రీ సర్వే గ్రామసభ

## హాజరైన మడకశిర ఇంచార్జి ఆర్‌డిఓ ఆనంద్ కుమార్



**అమరాపురం,మార్చి 25,మనంన్యూస్:** అమరాపురం మండలం,బసవన పల్లి పంచాయతీ రెవెన్యూ గ్రామమైన వీరబొమ్మనహళ్లి గ్రామంలో బుధవారం జరిగిన రీ సర్వే గ్రామ సభకు మడకశిర ఇంచార్జి ఆర్ డి ఓ ఆనంద్ కుమార్ పాల్గొన్నారు. అమరాపురం తహసీల్దార్ లక్ష్మీ నరసింహం,మండల సర్వేయర్ పుట్టరాజు,మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ విన్సెంట్ పాల్,విఆర్ఓ శివన్న తదితర రెవెన్యూ సిబ్బందిలు కలసి రీ సర్వే గ్రామ సభను నిర్వహించగా ఇంచార్జి ఆర్ డిఓఆకస్మాత్తుగా రీసర్వే గ్రామ సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వంఎంతగానో ప్రతిష్టత్మాకంగాచేపట్టిన రీసర్వే కార్యక్రమాన్ని పగడ్భశీదిగా నిర్వహించాలని అయన అధికారులకు,సిబ్బందికి పలు సూచనలు,సలహాలునిచ్చారు. రీసర్వేద్వారా ప్రతిరైతుకుభరోసానిస్తుంద న్నారు. కావున గ్రామ ప్రజలు,రైతులు ప్రతి ఒక్కరు రీ సర్వే బృందానికి తమ వంతు బాధ్యతగా సహాకరించాలని ఆర్‌డిఓకోరారు. ఈకార్యక్రమంలో బసవన పల్లి రెవెన్యూగ్రామాలప్రజలు,రైతులు,రెవెన్యూసిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డికి ఘన సన్మానం




**ధర్మవరం అర్బన్, మార్చి 25 మనంన్యూస్:** స్థానిక శివరాం నగర్ కాలనీకి చెందిన వాల్మీకి శీలం విష్ణువర్ధన్ కు ధర్మవరం పట్టణ వైయస్సార్సీపి విద్యార్థి విభాగ అధ్యక్షునిగా నియమించారు. ఈ సందర్భంగా ధర్మవరం పట్టణం పోతుకుంటకు వెళ్లే సమీపాన వాల్మీకి కళ్యాణ మండపంలో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డికి బుధవారం గజమాలతో ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగ నాయకులు వినయ్ గౌడ్, రవి, పురుషోత్తం, అమర్నాథ్ రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గుడిబండలో ఎచ్ పి గ్యాస్ ఏజెన్సీ కార్యాలయం అకస్మిక తనిఖీ

**– ఆర్‌డిఓ ఆనంద్ కుమార్**

**మడకశిర,మార్చి 25,మనంన్యూస్:** మండల కేంద్రమైన గుడిబండలోని ఎచ్ పి గ్యాస్ ఏజెన్సీస్ కార్యాలయంను మడకశిర ఆర్ డి ఓ ఆనంద్ కుమార్ బుధవారం అకస్మికశీగా తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా అయన గ్యాస్ స్టాక్,సేల్స్ రిజిస్టర్ లను స్పష్టంగా పరిశీలించారు. సిలెండర్ బుక్ చేసుకున్న వారికి సకాలంలో గ్యాస్ సిలెండర్ పంపిణీ చేస్తున్నారా లేదా అంటూ గ్యాస్ ఏజెన్సీ మేనేజర్ ద్వారా ఆరా తీశారు. ఈ సందర్బంగా ఆర్ డి ఓ మాట్లాడుతూ సిలిండర్ బుక్ చేసుకున్న లబ్ధిదారులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో గ్యాస్ సిలిండర్ ను పంపిణీ చేయాలన్నారు. లబ్ధిదారుల అవసరాల మేరకు రోజు వారిగా సిలెండర్‌లను నిల్వ ఉంచాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న రాయితీ సిలెండర్ పంపిణీలో నిర్లక్ష్యం,జాప్యం చేస్తే మాత్రం శాఖ పరమైన చర్యలు తప్పవని అయన హెచ్చరించారు. ఆర్‌డిఓ వెంట స్థానిక తహసీల్దార్ శ్రీధర్,రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# స్వచ్ఛత గ్రామాలుగా తీర్చిదిద్దుదాం

### కూటమి నాయకులు ప్రజలకు పిలుపు




**ధర్మవరం అర్బన్ మార్చి 25 మనంన్యూస్ :** గ్రామీణ ప్రాంతాల్లో చెత్తా చెదారంఎక్కడపడితే అక్కడవేయకుండా చెత్త తరలింపు తరలింపు యంత్రాల్లో వేసి స్వచ్ఛత గ్రామాలుగా తీర్చిదిద్దడానికి గ్రామీణ ప్రజల సహకరించాలని బిజెపి రాష్ట్ర నాయకులు సంధిరెడ్డి శ్రీనివాసులు, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, మంత్రి కార్యాలయ ఇన్చార్జ్ హరీష్ బాబు పిలుపునిచ్చారు. బుధవారం ధర్మవరం మండల పరిషత్ కార్యాలయం వద్దఇంచార్జ్ ఎంపీడీవోవెంకటేశ్ ఆధ్వర్యంలో స్వచ్ఛత తరలింపు యంత్రాలను పంచాయతీలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛత గ్రామాలుగా తీర్చిదిద్దడానికి అనలేని కృషి చేస్తున్నారనివివరించారు.మన పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యంగా ఉండాలని వారు కోరారు. ప్రతి ఒక్కరు భాగస్వామశీతో గ్రామీణ ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు పోతుకుంట రాజు, ఏవో నబి రసూల్, ఆయా పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల్లో తాగునీటి సమస్య తీర్చండి





**నార్పల మార్చ్ 25 మనంన్యూస్ :** మండలంలో హెచ్. సోధన పల్లి, మంగ పట్నం గ్రామాల్లో తాగునీటి సమస్య నెలకొందని సిపిఐ మండల కార్యదర్శి గంగాధర తెలిపారు. గ్రామాల్లో నెలకొన్న తాగునీటి సమస్య పరిష్కారంలో ఎంపీడీవోనిర్లక్ష్య వైఖరిప్రదర్శిస్తున్నారనిపాత్రికేయులసమావేశంలో పేర్కొన్నారు. తాగునీటి సమస్య పరిష్కారంలో నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తే ఎంపీడీవో కార్యాలయంముందునిరసనకార్యక్రమాన్నిచేపడతామనితెలిపారు. కార్యక్రమం లో సుధాకర్, చేపల రామాంజి, పెద్ద పెద్దయ్య, లలితమ్మ పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వ కృషితో ఆర్‌డీటీకి ఎఫ్‌సీఆర్‌ఏ రెన్యువల్


### మహానుభావుడు డాక్టర్ విన్సెంట్ ఫెర్రర్‌కి ఘన నివాళులు అర్పించి పాలాభిషేకం చేసిన గార్లదిన్నె మండల టీడీపీ నాయకులు

**గార్లదిన్నె మార్చి 25 మనంన్యూస్ :** మండలం కేంద్రంలోని మండల కన్వీనర్ పాండు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వ కృషితో ఆర్‌డిటికి ఎఫ్‌సీఆర్‌ఏ రెన్యువల్ చెయ్యడం శుభపరిణామం అని పాలాభిషేకంచేసి ప్రధానమంత్రి "నరేంద్రమోడీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడకి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , మంత్రి"నారా లోకేష్ ఎంపీ అంబికాలక్ష్మీనారాయణకి,ఎమ్మెల్యే బండారు శ్రావణి" శ్రీ కృతజ్ఞతలు తెలియజేసిన క్లస్టర్,యూనిట్, బూత్ ఇంచార్జిలు టీడీపీ సీనియర్ నాయకులు మరియు మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు




# ఆర్డీటీ ఎఫ్‌సీఆర్‌ఏ రెన్యువల్‌తో పేదలకు లబ్ధి

- మొదటినుండి కష్టపడిన నారా లోకేష్ రుణపడి ఉంటామన్నారు
- ఆర్డీటీ ఎఫ్‌సీఆర్‌ఏను రెన్యువల్ చేసిన కేంద్రం,రాష్ట్ర ప్రభుత్వాలకు అభినందనలు
- బత్తలపల్లిలో విజయోత్సవ ర్యాలీ




**బత్తలపల్లి, మార్చి 25 మనంన్యూస్ :** ఆర్డీటీ సంస్థల్లో చదువుకున్న వారు పెద్ద పెద్ద ఉన్నత ఉద్యోగాలు,రాజకీయ నాయకులు, వివిధ రంగాల్లో స్థిరపడి ఉన్నారని ప్రజా సంఘం నాయకులు పేర్కొన్నారు. ఆర్డీటీ సంస్థకు ఎఫ్‌సీఆర్‌ఏ రెన్యువల్ ను కేంద్ర ప్రభుత్వం అనుమతించడంతో బుధవారం బత్తలపల్లిలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఎస్సీ జన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు దాసగానిపల్లి కుళ్లాయప్ప మాట్లాడుతూ గత 50 సంవత్సరాల నుంచి ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఆర్డీటి సంస్థ బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాల అందిస్తూ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తుందన్నారు. ప్రభుత్వాలు అందించలేని పథకాలను సంస్థ అందించినప్పటికీ రెన్యువల్ విషయంలో వెనుకడుగు వేయడంతో పేదలకు దక్కాల్సిన పథకాలను దూరం చేయడమేనన్నారు. అయితే కూటమి ప్రభుత్వం ఎఫ్సీఆర్ఏను రెన్యువల్ చేయడం వల్ల పేదల బతుకులలో వెలుగులు నింపినట్టేనన్నారు. వాటికి కృతజ్ఞతగా ఉమ్మడి జిల్లా ప్రజలంతా ఉంటామన్నారు. అనేకసార్లు కుల మతాలక తీతంగా ఉద్యమాలు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఉద్యమాలను గుర్తించే ప్రభుత్వాలు వెంటనే రెన్యువల్ చేయడం ఎంతో శుభ పరిణామాన్ని పేర్కొన్నారు. ఉచితవిద్య,వైద్యం,తాగునీరు గ్రామాల అభివృద్ధి ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు ఉచితంగా గృహ నిర్మాణం వంటి అనేక పథకాలు అందిస్తున్న సంస్థ భవిష్యత్తులో ఇలాంటి కష్టాలు రాకుండా చూడాలన్నారు. మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు.. ఆర్డీటీ ఎఫ్‌సీఆర్‌ఏను రెన్యువల్ లో మొదటి నుండీ పోరాడుతున్న మంత్రీ నారా లోకేష్ కు రాయలసీమ ప్రాంతాల ప్రజలు నుండీ పెద్ద ఎత్తున ఆనందం వ్యక్తం చేస్తున్నరన్నారు. పాదయాత్రలో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం ఎంతో శుభ పరిణామమని అలాగే ఆ టీమ్ లో ఉన్న ఎంపీలు లావు కృష్ణదేవరాయలు, అంబికా లక్ష్మీనారాయణకుకృతజ్ఞతలుఅన్నారు. ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఇలాంటి మంచి పనులు జరగడం పేద ప్రజల కుటుంబాల్లో వెలుగుల నింపడమన్నారు. ఎస్సీ జన సంఘం రాష్ట్ర ఇంచార్జ్ మాల్యవంతం రాంప్రసాద్, ఆంధ్రా కర్ణాటక స్టేట్ ఇంచార్జీ సాకే కుళ్ళాయప్ప, రాష్ట కార్యదర్శి నిడిగల్లు ధను, బీఎస్పీ ధర్మవరం ఇంచార్జీ సాకే వినయ్ కుమార్,జై భీమ్ రావ్ భారత్ పార్టీ అనంతపూర్ జిల్లా అధ్యక్షులు గట్టు రామాంజినేయులు,టీడీపీ జిల్లా మీడియా కోఆర్డినేటర్ కేశగాళ్ళ శ్రీనివాసులు, బీజేపీ నాయకుడు వెంకట చౌదరి ( పిల్ల చౌదరి ), టీడీపీ బత్తలపల్లి ఎస్సీ సెల్ అధ్యక్షులు, విశ్రాంత ఉపాధ్యాయుడు ఉమ్మల చంద్రశేఖర్, బీజేపీ మండల అధ్యక్షులు ఆకులేటి భాస్కర్,ధర్మవరం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కొంక నాగార్జున, సింగిల్ విండో డైరెక్టర్ అనుగుత్తి రమణ,జనసేన పార్టీ బత్తలపల్లి మండల కన్వీనర్ పురంశెట్టి రవి,రైతు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కమతం కాటమయ్య, సిపిఐ మండల కార్యదర్శి బండల వెంకటేష్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి నాగభూషణ్,దళిత హక్కుల పోరాట సమితి సత్యసాయి జిల్లా అధ్యక్షులు సాకే రామకృష్ణ,కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు సురేంద్ర నాయుడు బత్తలపల్లి మండల ఓబీసీ మండల అధ్యక్షులు గురు,బీజేవైఎం జిల్లా కార్యదర్శి కప్పల సుదర్శన్, ఎస్సీజనసంఘం ధర్మవరం ఇంచార్జ్ శీన,ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షురాలు కాంతమ్మ, బత్తలపల్లి మండల ప్రధాన కార్యదర్శి ఓబులయ్య, అనంత పూర్ జిల్లాఇంచార్జ్మేకలరమేష్ తదితరులున్నారు.



# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను అభినందించిన పెనుకొండ పట్టణ దళిత సంఘాల నాయకులు

– ఎంఎన్ మూర్తి, కోనాపురం పెద్దన్న





**పెనుకొండ మార్చి 25 మనంన్యూస్ :** భారతదేశంలోనే అత్యంత కరవు జిల్లా ఉమ్మడి అనంతపురం జిల్లా. ఉమ్మడి జిల్లాకు దాదాపు ఆరు దశాబ్దాల క్రితం స్పెయిన్ దేశస్తులైన స్వర్గీయ విన్సెంట్ ఫెర్రర్ దంపతులు మొదటిగా కళ్యాణ దుర్గం ప్రాంతంలో పర్యటించారు.బడుగు, బల హీన,దళిత వర్గాల జీవితాలు జీవన స్థితిగతులు అత్యంత దుర్లభంగా దయనీయంగా సాగుతున్న వారి జీవితాలను చూసి చలించి వారి జీవన స్థితిగతులలో మార్పులు తేవాలని సామాజిక న్యాయం సామాజిక భద్రతకు, ఉన్నతికి పెద్దపీట వేయాలని వారి కుటుంబంలోని పిల్లలు ఉన్నత చదువులు చదువుకోవాలని, విద్య ,వైద్య, వ్యవసాయం, గృహ నిర్మాణం అందించాలని కృత నిశ్చయంతో ఇక్కడ ఆర్డిటి కార్యక్రమాలకు కేంద్ర బిందువుగా చేసుకుని ఎన్నో సేవా కార్యక్రమాలతో ముందుకు సాగారు.ఆకోవలోనే ఆర్డిటి (రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ )సంస్థను ఏర్పాటు చేసుకొని సంస్థకు తమ దేశ పౌరుల ఆర్థిక చేయూతతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి బడుగు,బలిహీన, దళిత సామాజిక వర్గాల్లో వెలుగులు నింపి వారికి ఆర్డిటి సంస్థ నుండి వ్యవసాయభూములుఇచ్చి వ్యవసాయంలో ప్రోత్సహించి వారిపిల్లలకు విద్య ఉపాధి అవకాశాలకు మరియు వైద్య సేవలకు కార్పొరేట్ స్థాయిలో ఆసుపత్రులు నిర్మించి వైద్య సేవలు అందించారు.అదేవిధంగా వికలాంగులకు సంస్థ ద్వారా కృత్రిమ అవయాలను ఏర్పాటు చేసి పేదల యొక్క మానసిక స్థితి నుండి బయటపడవేసి స్వయం ఉపాధికి ప్రోత్సహించారు. అదేవిధంగా వ్యవసాయం కొరకు అనేక గ్రామాల్లో చెక్ డ్యాములను నిర్మించి వర్షపు నీరును నిల్వ ఉంచి చుట్టుప్రక్కల బోర్లకు, వృక్ష సంపదకు నీరు అందింది.అదేవిధంగా ప్రతి గ్రామంలో దళితుల ఉన్నతికి కాలనీలలో కమ్యూనిటీ భవనాలను నిర్మించి ఆ కాలనీలోని బాల బాలికలకు ఉచితంగా విద్యను అభ్యసించడానికి ఉపాధ్యాయులను ఏర్పాటు చేశారు. ఆకోవలోనే బడుగు బలహీన వర్గాల్లోని పిల్లల్లో క్రీడా నైపుణ్యానికి వెలికి తీయడానికి అనేక క్రీడలలో వారికి ఫర్ ఫీజు ఇవ్వడానికి ఆర్డిటి సంస్థ ద్వారా అనంతపురం పట్టణంలో క్రీడా మైదానాన్ని కూడా ఏర్పాటు చేశారు. ప్రభుత్వానికి సమాంతరంగా పనిచేసు కుంటూ ఈ అనంతపురం జిల్లాలోనే కాక తెలంగాణలో మరియు రాయలసీమ జిల్లాల్లో కూడా ఆర్డిటి సేవా కార్యక్రమాలను విస్తృత పరిచి సామాజిక సేవలకు పెద్దపీట వేయడం జరిగింది. బడుగు బలహీన దళిత వర్గాల్లోని పిల్లలు ఉన్నత చదువులకు దూరమైన వారికి ప్రతి సంవత్సరం నిర్వహించే ఆర్డిటి సెట్ ద్వారా ఉత్తీర్ణులైన 1000 మంది విద్యార్థినీ విద్యార్థులకు ఉచితంగా కార్పొరేట్ విద్యను అందించేవారు. ఇటువంటి తరుణంలో గత 3 సంవత్సరాలు క్రితం కేంద్ర ప్రభుత్వం సంస్థకు సంబంధించిన ఎఫ్ సి ఆర్ఏ ను రెన్యువల్ చేయకపోవడంతో సంస్థ అనేక సేవా కార్యక్రమాలకు స్వస్తి పలికింది. ఆర్డిటి సంస్థలో పనిచేసేఉద్యోగులకుదాదాపురెండు సంవత్సరాలుగా జీతాలు కూడా చెల్లించలేని పరిస్థితిలో ఉంటేసంస్థసొంత వాహనాలను కూడా విక్రయించి సంస్థలోని ఉద్యోగులకు జీతాలు చెల్లించడం జరిగిందన్నారు.అదేవిధంగా ఉన్నత విద్యకు ఆర్డిటి సెట్ పరీక్షకు పత్రికా ప్రకటన ఇచ్చి నిధులు రాకపోవడంతో రద్దుపరిచి బడుగు బలహీన వర్గాల పిల్లలకు నిరాశపరిచింది. ఈ విధంగా కేంద్ర ప్రభుత్వం ఎఫ్ సి ఆర్ఏ ను రెన్యువల్ చేయకపోవడంతో జిల్లాలోని దళిత సంఘాలు, పలు ప్రజా సంఘాలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావడానికి పలు రకాలుగా దాదాపు 2 సంవత్సరాలకు పైబడి ఉద్యమాలను కొన సాగించడంతో జిల్లాలోని పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు,మంత్రులు,ఇతరప్రజా ప్రతినిధులు, ఈ ఉద్యమాల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో కేంద్ర ప్రభుత్వం 24.03.26న ఆర్డిటి సామాజిక సేవలకు బడుగు బలహీన దళితవర్గాల్లోని పేదలకు అండగా నిలవాలని వారి విద్య, వైద్య, వ్యవసాయ రంగాలలో చేయూత నివ్వాలనికోరుతూఎఫ్సిఆర్ఏ ను పునరుద్ధరించింది. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయానికి స్వాగతిస్తూ కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించిన జిల్లా పార్లమెంట్ సభ్యులకు, శాసనసభ్యులకు, మంత్రులకు ధన్యవాదములు తెలియజేసుకుంటూ ఈ సంస్థకు కేంద్ర ప్రభుత్వం ఎఫ్సిఆర్ఏను రెన్యువల్ చేయాలని కోరుతూ పలు రకాలుగా ఉద్యమించిన మాతోటిఉద్యమ నాయకులకు,ఉద్యమాల్లోపాల్గొన్నప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియ జేస్తున్నామన్నారు

## పెండింగ్‌లో ఉన్న ఇంటి పన్నులపై దృష్టి



**గుడిబండ మార్చి 25 మనంన్యూస్** : గుడిబండ మండల కేంద్రంలో పెండింగ్‌లో ఉన్న ఇంటి పన్ను వసూళ్లపై డీఎల్పీఓ శివనారాయణ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. ఈ సందర్భంగా ఆయన మండల కేంద్రంలో పర్యటించి ఇంటిపన్ను బకాయిలను వసూలు చేశారు. మండల కేంద్రంలోని ప్రజలు తమ ఇంటి పన్నుతో పాటు దుకాణాల పన్నును కూడా సమయానికి చెల్లించాలని ఆయన సూచించారు. గ్రామాభివృద్ధి పనులు సజావుగా కొనసాగాలంటే పన్నుల వసూళ్లు ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. మండల కేంద్రంలోని గృహాల యజమానులు, దుకాణాల యజమానులు గ్రామపంచాయతీకి బకాయిలు ఉన్న వారు ఆలస్యం చేయకుండా వెంటనే చెల్లించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కేశవరెడ్డి, డిప్యూటీ ఎంపిడిఓ నాగరాజు నాయక్, గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు కార్యదర్శులు పాల్గొని పన్ను వసూళ్ల కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బార్‌ను కైవసం చేసుకున్న రుద్ర రవికుమార్



**ధర్మవరం అర్బన్ మార్చి 25 మనంన్యూస్ :** పట్టణంలోని ధర్మవరంలో మూడవ మద్యం బార్ను రుద్ర రవికుమార్ లక్కీ డ్రా లో విజేతగా నిలవడం జరిగిందని ఎక్సైజ్ సిఐ చంద్రమణి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బుధవారం పుట్టపర్తి లోని కలెక్టరేట్ ఆఫీసులో పారదర్శకంగా మద్యం దుకాణాల కేటాయింపు జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిందని తెలిపారు. అనంతరం సీఐ చంద్రమణి మాట్లాడుతూ బార్ లైసెన్స్ కేటాయింపు ప్రక్రియ పారదర్శకంగా జరిగిందని జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి గోవింద నాయక్ దరఖాస్తుల సమక్షంలో లాటరీ ప్రక్రియ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ లాటరీ ప్రక్రియలో ధర్మవరం పట్టణములోని నోటిపై చేసిన ఒక బార్కోసం ముగ్గురు వ్యక్తుల నుండి మొత్తము నాలుగు దరఖాస్తులు అందాయని, అందులో లాటరీలో విజేత రుద్రా రవికుమార్ నిలవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ జన్మదిన వేడుకలు

**అనంతపురం, మార్చి 25 మనంన్యూస్** : గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ జన్మదిన వేడుకల్లో భాగంగా బుధవారం అనంతపురం నగరంలోని స్థానిక చైతన్య బ్లడ్ క్యాంప్ బ్లడ్ బ్యాంక్ లో రామ్ చరణ్ ఫాన్స్ జిల్లా అధ్యక్షులు ఇమామ్ హుస్సేన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జనసేన నాయకులు, మెగా అభిమానులు అందరూ పాల్గొని రక్తదానం చేశారు. కార్యక్రమంలో సీనియర్ అభిమానులు చంద్రమౌళి, కాయగూరల లక్ష్మీప్రసాద్, సురేష్, రాఘవ, జనసేన, నాయకులు అంజి, విశ్వసాయి, రామ్ చరణ్ అభిమానులు, శేషాద్రి, వరుణ్, చిన్న సంపత్, సాయికృష్ణ, వెంకీ, లోకేష్, చిన్న తదితరులు పాల్గొన్నారు.



# లక్షలాది జీవితాలకు వెలుగులు

**నార్పల మార్చ్ 25 మనంన్యూస్ :** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తోందని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతోందని టిడిపి జిల్లా నాయకులు ఆలం వెంకట నరసా నాయుడు పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని గాంధీ కూడలిలో ఆర్డిటి సంస్థకు ఎఫ్‌సిఆర్ఏ పునరుద్ధరణ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే బండారు శ్రావణి చిత్రపటాలకు టిడిపి నేత ఆలం వెంకట నరసా నాయుడు సారధ్యంలో టిడిపి, జనసేన, బిజెపి శ్రేణులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఈ సందర్భంగా ఆలం వెంకట నరసా నాయుడు మాట్లాడుతూ.. ఆర్డిటి సంస్థకు కూటమి ప్రభుత్వం ఎఫ్ సి ఆర్ ఏ పునరుద్ధరణకు చర్యలు తీసుకొని ఉమ్మడి అనంతజిల్లాలో లక్షలాది బడుగు బలహీన, పేదల కుటుంబాల్లో వెలుగులు తెచ్చిందని



పేర్కొన్నారు. ఇచ్చినమాటకుకట్టుబడే నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు, నారా లోకేష్, పవన్ కళ్యాణ్ సారుధ్యంలో ఆర్డిటి సంస్థకు ఎఫ్‌సి ఆర్‌ఏ సాధ్యమైందనితెలిపారు. కార్యక్రమంలో జనసేన మండల కన్వీనర్ గంజికుంట రామకృష్ణ, బిజెపి మండలఅధ్యక్షులుప్రభాకర్‌రెడ్డి, తుపాకుల భాస్కర్, కాశీ విశ్వనాథ్, జాఫర్ వలి, పూజారి లక్ష్మీనారాయణ, కేశేపల్లి నాగేంద్ర యాదవ్, టిడిపి మండల కన్వీనర్‌కుల్లాయప్ప,టిడిపి,జనసేన,బిజెపి నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆర్డిటి ఎఫ్‌సిఆర్‌ఏ రెన్యువల్ హర్షనీయం...

### – మాసులు చంద్రమోహన్ – మంత్రి లోకేష్ కృషితో ఆర్డిటికీ అనుమతులు

**సింగనమల మార్చి 25 మనంన్యూస్ :** ఆర్డిటి సేవలను తిరిగి యధావిధిగా కొనసాగించేందుకు ఎఫ్‌సిఆర్‌ఏ ( ఫారిన్ కంట్రీ రెగ్యులైజేషన్ యాక్ట్‌ను కేంద్ర ప్రభుత్వం పునరుద్ధరించడంపై,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాసూలు చంద్ర మోహన్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాసూలు చంద్రమోహన్ మాట్లాడుతూ అనంతపురం జిల్లాలోని బడుగు బలహీన వర్గాల పాలిట ఆశాదీపంగా వెలుగొందుతున్న ఆర్డిటి సంస్థ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చే విధంగా, పలుమార్లు కేంద్ర ప్రభుత్వానికి వినతి పత్రాల ద్వారా విన్నవించుకుంటూ, ఆర్‌డిటి సేవలు అనంత జిల్లాకు ఎంతో అవసరమని, ఇది వరకే ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిందని కేంద్ర ప్రభుత్వానికి తెలుపుతూ తిరిగి యధావిధిగా సేవలు కొనసాగేలా కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌సిఆర్‌ఏ అనుమతులను పునరుద్ధరించేలా ఎంతో కృషిచేసిన ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌కు ధన్యవాదాలు అని తెలియజేశారు. అలాగే సింగనమల శాసన సభ్యురాలు బండారు శ్రావణి శ్రీ సింగనమల నియోజకవర్గం లోని దళితులకు మరియు బడుగు బలహీన వర్గాలకు ఆర్డిటి సేవలు ఎంతో అవసరమని పలుమార్లు శాసనసభలో విన్నవించి, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కేంద్రానికి విన్నవించే విధంగా శాసనసభలో గళం వినిపించిన మన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కిబిమరియు పార్లమెంటులో ఆర్డిటి సేవల యొక్క అవసరాన్ని కేంద్ర ప్రభుత్వానికి తెలియజేసిన అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణకి ధన్యవాదాలు అని తెలియజేశారు. ఆర్డిటి సేవలు తిరిగి



బడుగు బలహీన వర్గాల ప్రజలకు అందుబాటులోకి రావడం పై అనంత జిల్లా ప్రజలు కూడా కూటమి ప్రభుత్వం యొక్క కృషి పై హర్షం వ్యక్తం చేస్తున్నారని, ఆర్డిటి సేవల పునరుద్ధరణకై పోరాడిన జిల్లాలోని మంత్రులకు 14 నియోజకవర్గాల ఎమ్మెల్యేలకు మరియు ప్రతి ఒక్క ప్రజా నాయకుడికి ధన్యవాదాలు తెలియజేశారు.

## ఎస్సీ, ఎస్టీ లకు ప్రభుత్వం నుండి పూర్తి స్థాయిలో లబ్ధి అందేలా చూడాలి

### జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

**అనంతపురం, కలెక్టరేట్ మార్చి 25 మనంన్యూస్ :**
షెడ్యూల్ కులాలు, షెడ్యూలు తెగల వారికి ప్రభుత్వం నుండి అందే సహాయ సహకారాలను, లబ్ధిని నిష్పక్షపాతంగా పూర్తిస్థాయిలో అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల కాంపోనెంట్ మానిటరింగ్ కమిటీ జిల్లా స్థాయి సమీక్ష సమావేశాన్ని సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి ప్రభుత్వ పథకంలో 17.08 శాతం ఎస్సీలకు, 5.53 శాతం ఎస్టీలకు వ్యయానికి సంబంధించిన శాతం ఖచ్చితంగా పూర్తి స్థాయిలో ఖర్చు చేసేలా చూడాలని ఆయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. ఆయా శాఖల పరిధిలో ఎస్సీలకు, ఎస్టీలకు కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి చేయడంలో ఎటువంటి పరిస్థితుల్లోనూ తక్కువ కావడానికి వీలు లేదని, ఆయా శాఖల కింద మంజూరైన నిధుల్లో ప్రాధాన్యతగా ఎస్సీ, ఎస్టీ నిధులను ఖర్చు పెట్టాలని, ఖర్చు పెట్టకపోతే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నగరపాలక సంస్థ, ఇతర మున్సిపాలిటీల పరిధిలో అభివృద్ధి పనుల్లో ముందుగా ఆయా ప్రాంతాల్లో పనులు చేపట్టాలని, పనులు పూర్తయ్యాక బిల్లులు అప్లోడ్ లో కూడా ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన ప్రకారం లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. హౌసింగ్ కింద ఎస్సీ, ఎస్టీలకు ఇళ్ల మంజూరుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, జనాభాకు అనుగుణంగా మంజూరులు ఇవ్వాలన్నారు. స్త్రీనిధి కింద రుణాల మంజూరు చేయాలని, కొత్త సామాజిక పెన్షన్ల మంజూరు సమయంలో ఎస్సీ, ఎస్టీ కమ్యూనిటీ వద్ద అవగాహన కల్పించాలని, సదరం క్యాంపులపై కూడా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఉపాధి పథకం కింద నమోదు చేసుకున్న ఎస్సీ, ఎస్టీలకు పని కల్పించాలని,ఇందులో చేరుకున్న లక్ష్యం తక్కువగా ఉందని, ఎక్కువ స్థాయిలో పనులు కల్పించాలని, ఈ విషయమై క్షేత్రస్థాయిలో ఏపీఓలకు నిత్యం అవగాహన కల్పించాలని, ప్రతి వారం పనుల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల అభివృద్ధి కోసం కేటాయించిన పర్సంటేజ్ ప్రకారం నిధులు ఖర్చు చేసేలా చూడాలని, ఇందుకు ఆయా శాఖల అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. జిల్లాలోని సంక్షేమశాఖలపరిధిలోనిరెసిడెన్షియల్ పాఠశాలలు & హాస్టళ్లలో జీరో వేస్ట్ మేనేజ్‌మెంట్ అమలు చేయాలని,వచ్చేమూడునెలల్లోగాఅన్ని గురుకులాలు, కేజీబీవీఎస్, మోడల్ స్కూళ్లు మరియు ఇతర సంక్షేమ హాస్టళ్లలో జీరో వేస్ట్ మేనేజ్‌మెంట్ అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా శాఖల జిల్లా అధికారులతో జిల్లా పరిషత్ సీఈవో సమన్వయం చేసుకోవాలని, రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టళ్లలో జీరో వేస్ట్ మేనేజ్‌మెంట్ అమలయ్యేలా ఉపాధి కింద పనులు చేసేలా చూడాలని, ఇందుకు సంబంధించి ప్రతిపాదనలు నెల రోజుల్లోగా పంపించాలన్నారు. ఏప్రిల్ కల్లా అన్ని పనులు పూర్తి కావాలి :అనంతరం మినీ కాన్ఫరెన్స్ హాల్లో పిఎంఏజివై ( పి ఎం ఎ జి వై )పై జిల్లా స్థాయి ప్రాజెక్ట్ మదింపు – సమన్వయ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పిఎంఏజివై కింద 11 గ్రామాల్లో మూడు దశల్లో పనులు చేపట్టడం జరగగా, అందులో మొదటి దశలో మంజూరైన 38 పనులు, రెండవ దశలో మంజూరైన 79 పనులు, మూడో దశలో మంజూరైన 32 పనుల్లో ఏప్రిల్ నెలాఖరుకల్లా అన్ని పనులు పూర్తి కావాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సోషల్ వెల్ఫేర్ జెడి మరియు బిసి వెల్ఫేర్‌డిడిఖుష్బూకొఠారి,డిటిడబ్ల్యుఓ శ్రీనివాస రావు, పశుసంవర్ధక శాఖ జెడి ప్రేమ్ చంద్, జెడ్పి సీఈవో శివశంకర్, డిపిఓ నాగరాజు నాయుడు, డిఆర్డిఏ పిడి శైలజ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సురేష్, హౌసింగ్ పిడి శైలజ, ఏపీఎమ్ఐపి పిడి రఘునాథరెడ్డి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కుముద, నగరపాలక సంస్థ కమిషనర్ జస్వంత్ రావు, మున్సిపల్ కమిషనర్లు, ఆయాశాఖలఅధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర అభివృద్ధి కోసమే చంద్రబాబునాయుడు ముఖ్య ఉద్దేశం

**- స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన - ఉత్తరాంధ్ర అభివృద్ధికి కొత్త యుగం**

**- ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్**

కదిరి, మార్చి 25 మనంన్యూస్: నియోజకవర్గ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో విలేకరులతో మాట్లాడుతూ:-అనకాపల్లి జిల్లాలో ఆర్సెలార్ మిట్టల్ ఉ నిప్పాన్ స్టీల్ సంయుక్తంగా ఏర్పాటు చేస్తున్న భారీ స్టీల్ ప్లాంటు శంకుస్థాపన జరగడం రాష్ట్రానికి గర్వకారణం. దేశ ఉక్కు తయారీ సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేసే ఒక ప్రపంచస్థాయి సమీకృత ఉక్కు కర్మాగారానికి సోమవారం నాడు కేంద్రమంత్రి కుమారస్వామి, సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేశారు. దేశంలోనే అతిపెద్ద గ్రీన్ ఫీల్డ్ స్టీల్ ప్రాజెక్టులలో ఒకటైన ఈ ప్రాజెక్ట్ సుమారు రూ.1,35,964 కోట్లకు పైగా పెట్టుబడితో అతిపెద్ద ఉక్కు కర్మాగారాన్ని నిర్మించబోతుంది. లక్షకు పైగా ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ అవకాశాలు సృష్టించబడతాయి. స్థానిక యువతకు భారీ స్థాయిలో ఉపాధి లభిస్తుంది. స్కిల్ డెవలప్మెంట్, టెక్నికల్ ట్రైనింగ్, అనుబంధ పరిశ్రమల ద్వారా యువతకు దీర్ఘకాలిక అవకాశాలు ఏర్పడతాయి. కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, పారదర్శక పాలసీలు, వేగవంతమైన అనుమతులు పెట్టుబడులను ఆకర్షించడంలో కీలక పాత్ర పోషించాయి. ప్రపంచ స్థాయి కంపెనీలు ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తున్నాయంటే అది ప్రభుత్వంపై ఉన్న విశ్వాసానికి నిదర్శనం.మంత్రి నారా లోకేష్ కృషి ఈ ప్రాజెక్ట్ వెనుక ప్రధాన శక్తి. పెట్టుబడిదారులతో నిరంతర చర్చలు, ప్రత్యక్ష సమన్వయం, తక్కువ సమయంలో క్లియరెన్సు పూర్తి చేయించడం ద్వారా ఈ ప్రాజెక్టు సాధించారు. కేవలం ఒక జూమ్ కాల్ మీట్తోనే దేశంలోనే అతిపెద్ద ఉక్కు కర్మాగారాన్ని ఉత్తరాంధ్రకు తీసుకొచ్చి పెట్టుబడుల ఆకర్షణలో ఆంధ్రప్రదేశ్ ను స్వర్గధామిగా నిలిపారు. "జాబ్స్ ఫస్ట్ " విజన్ తో యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా మంత్రి లోకేష్ గారు ముందుకు తీసుకెళ్లిన ప్రాజెక్ట్ ఇది. యువతకు ఉపాధి అవకాశాలను సృష్టించడమే కాదు.. పారిశ్రామిక ఆవిష్కరణల్లో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెడుతుంది. ఈ ప్రాజెక్టు రాకతో ఉత్తరాంధ్ర ఇండస్ట్రియల్ హబ్ అభివృద్ధి చెందుతోంది. పోర్ట్ కనెక్టివిటీ, రహదారి, రైల్వే సదుపాయాలు మెరుగుపడి లాజిస్టిక్స్ రంగం బలోపేతం అవుతుంది.ఎంఎస్ ఈ లు లు, చిన్న పరిశ్రమలు ఈ ప్రాజెక్ట్ వల్ల అభివృద్ధి చెందుతాయి. స్థానిక ఆర్థిక వ్యవస్థకు ఊతం లభిస్తుంది. ఆర్థిక రాజధానిగా విశాఖను, రాష్ట్ర జీడిపి వృద్ధి, పారిశ్రామిక విస్తరణ, పెట్టుబడుల ప్రవాహం పెరగడానికి ఈ ప్రాజెక్ట్ కీలకం. ఇది కేవలం ఒక స్టీల్ ప్లాంట్ కాదు.. ఇది ఆంధ్రప్రదేశ్ యువత భవిష్యత్తును మార్చే ఉపాధి యంత్రం. ఈ పరిశ్రమ రాకపై దేశ ప్రధాని నరేంద్ర మోదీ సైతం హర్షం వ్యక్తం చేస్తూ ట్వీట్ చేశారు.

**రెండు దశల్లో ప్లాంట్ నిర్మాణం:**

5,465 ఎకరాల్లో నిర్మించనున్న ఈ పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్ష మందికి ఉద్యోగాలొస్తాయి. ఈ ప్రాజెక్టు రెండు దశల్లో పూర్తి కానుంది.

మొదటి దశలో ఏడాదికి 7.3 మిలియన్ టన్నులు (ఎంటీపీఏ), రెండో దశలో 10.5 ఎంటీపీఏ ఉత్పత్తి జరుగుతుంది. 2030 జూన్ నాటికి మొదటి బ్లాస్ట్ ఫర్నేస్, డిసెంబరు నాటికి రెండో బ్లాస్ట్ ఫర్నేస్ అందుబాటులోకి రానున్నాయి.ఈ స్టీల్ ప్లాంట్తో పాటు 50 ఎంటీపీఏ సామర్థ్యంతో క్యాప్టివ్ పోర్టును నిర్మించనున్నారు.రూ.11,192 కోట్లతో 316 ఎకరాల్లో దీనిని ఏర్పాటు చేస్తారు. దీనిద్వారా 6 వేల మందికి ఉద్యోగాలొస్తాయి. ఇక్కడి నుంచి జాతీయ రహదారికి అనుసంధానిస్తూ నాలుగు వరసల రహదారి నిర్మాణం కూడా జరగనుంది. పత్రిక ముఖంగా కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ తెలియజేశారు.

## గుత్తిలో అక్రమ గ్యాస్ నిల్వలపై రెవెన్యూ దాడులు



**గుత్తి మార్చి 25 (మనం న్యూస్ ) :** గుత్తి పట్టణంలోని పలు ప్రాంతాల నందు అక్రమ గ్యాస్ నిలువలపై తాసిల్దార్ పుణ్యవతి,డిప్యూటీ తాసిల్దార్ సూర్యనారాయణ ఆధ్వర్యంలో బుధవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుత్తి,గుత్తి ఆర్ఎస్ నందు హోటల్లలో వివిధ రకమైన గ్యాస్ ఉపయోగించే వాణిజ్య వ్యాపారాలందు తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఇంటికి ఉపయోగించే గ్యాస్ ను వ్యాపారాలకు వినియోగిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వారు తెలియజేశారు. గ్యాస్ బుక్ చేసిన తర్వాత రెండు నుండి మూడు రోజుల లోపల మీకు అందుతుందని తెలియజేశారు. గ్యాస్ పై వచ్చు పుకార్లను నమ్మవద్దని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# నారా లోకేష్ కృషి ఫలితమే ఆర్డిటి ఎఫ్‌సీఆర్ఏ లైసెన్స్ రెన్యువల్

**- ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్**



కదిరి, మార్చి25 మనంన్యూస్: కదిరి నియోజకవర్గం మోటుకపల్లి ఆర్ డిటి పాఠశాలలో పిల్లలతో కలసి కేక్ కట్‌చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు స్థానిక ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కృతజ్ఞతలును బుధవారం తెలిపారు. యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీ ప్రకారం, నేడు మంత్రివర్యులు నారా లోకేశ్ ఆర్డిటి ఎఫ్ సీ ఆర్ ఏ లైసెన్స్ రెన్యువల్ అయ్యిందని మంత్రి నారా లోకేష్ నిరంతర కృషి, ప్రత్యేక చొరవ వలనే పరిష్కారమైందన్నారు. ఆర్‌డిటి సంస్థ ఉమ్మడి అనంతపురము జిల్లాలో దాదాపుగా ఐదారు దశాబ్దాలుగా ఎనలేని సేవలను అందిస్తోందని, విద్య, వైద్యం, రైతాంగానికి, మహిళా సంక్షేమం సాధికారిత కొరకు, ఇలా అన్ని రంగాలలో విశేష సేవలను అందించి లక్షల మందికి పైగా సేవలను అందించిందన్నారు. అలాంటి



ఆర్డీటీకి వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు రెన్యూవల్ కొరకు అనేక ఆటంకాలు ఏర్పడ్డాయని, వారు ఏనాడూ రెన్యూవల్ కొరకు కృషి చేయలేదన్నారు. వారి నిర్లక్ష్యం కారణగాంనే ఆర్‌డిటి సేవలను ఆగిపోయే పరిస్థితికి చేరుకుందన్నారు. ఇప్పుడు వాళ్లు చేస్తున్నటువంటి తూతూ మంత్రపు పాదయాత్రలు, పోస్టు కార్డు ఉద్యమాలు, నిరసనలు జిల్లాలోని సందులు కూడా దాటి వెళ్లలేదన్నారు. దశాబ్దాలుగా పేదల కోసం సేవలందిస్తున్న ఆర్‌డిటీకి మళ్ళీ తన కార్యకలాపాలను యథావిధిగా కొనసాగించేలా చేయడం కూటమి ప్రభుత్వంతో సాధమైందని, ముఖ్యంగా ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాకి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, మంత్రి నారా లోకేష్ కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసిన కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్, కూటమి నాయకులు.

# ఆంధ్రప్రదేశ్‌లో 1.72 లక్షల ఉద్యోగాల తగ్గింపు

**- జాబ్ క్యాలెండర్‌పై వైఎస్సార్సీపీ విమర్శలు**

**గుత్తి, మార్చి 25 ( మనం న్యూస్ ):** పట్టణంలో వైఎస్సార్సీపీ ఐటీ యువజన విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతు వైఎస్ జగన్ పాలనలో 2024 మార్చి నాటికి ప్రభుత్వ ఉద్యోగుల సంఖ్య 11.79 లక్షలు ఉండగా, చంద్రబాబు పాలనలో 2025 డిసెంబర్ నాటికి అది 10.07 లక్షలకు పడిపోయిందని పేర్కొన్నారు. అంటే 22 నెలల్లో సుమారు 1.72 లక్షల ఉద్యోగాలు తగ్గిపోయాయని తెలిపారు. ఈ వివరాలు అసెంబ్లీకి సమర్పించిన ఆర్థిక శాఖ ద్రవ్య విధాన పత్రంలో వెల్లడయ్యాయని చెప్పారు. నిరుద్యోగులకు నెలకు రూ.3,000 భృతి ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయకుండా రూ.21,600 కోట్లను ప్రభుత్వం ఎగనామం పెట్టిందని విమర్శించారు. అలాగే వలంటీర్లు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పెద్ద ఎత్తున తొలగించి వారి జీవనోపాధిని దెబ్బతీశారని అన్నారు. మరోవైపు ప్రభుత్వం 54,903 మంది కన్సల్టెంట్లను నియమించి, వారికి ఏడాదికి రూ.3,054.78 కోట్ల వేతనాలు చెల్లిస్తోందని ఆరోపించారు. గత ప్రభుత్వంలో 96,675 మంది ఉన్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ప్రస్తుతం 87,681కు తగ్గిపోయారని, దాదాపు 8,994 మంది ఉద్యోగాలు కోల్పోయారని తెలిపారు. ప్రభుత్వ శాఖల్లో వేలాది ఖాళీలు ఉన్నప్పటికీ, కేవలం 10 వేల పోస్టులే ఖాళీగా ఉన్నట్లు చూపడం దారుణమని విమర్శించారు. గ్రూప్--2 పరీక్షలకు లక్షల మంది సిద్ధమవుతుండగా కేవలం 750 పోస్టులు మాత్రమే ప్రకటించడం అన్యాయమన్నారు. అలాగే 11 వేల పోలీస్ ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి, కేవలం 2,778 పోస్టులు మాత్రమే ప్రకటించడం



ప్రశ్నార్థకమని అన్నారు.హోంశాఖలో గతంలో 11,639 ఖాళీలు ఉన్నాయని అధికారికంగా తెలిపినా, తాజా జాబ్ క్యాలెండర్‌లో కేవలం 2,778 పోస్టులు మాత్రమే చూపారని, మిగిలిన పోస్టుల వివరాలు వెల్లడించలేదని విమర్శించారు. ఈ అంశంపై నిరుద్యోగులు హైకోర్టును ఆశ్రయించారని గుర్తుచేశారు. టీచర్ పోస్టుల విషయంలో కూడా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, ఆర్టీఈ చట్టం ప్రకారం భర్తీ చేయాల్సిన స్పెషల్ టీచర్ పోస్టులకు ఇప్పటివరకు నోటిఫికేషన్ ఇవ్వలేదన్నారు. అలాగే యూనివర్సిటీల్లో 3,220 అధ్యాపక పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చి, తరువాత దానిని తగ్గించడం మోసపూరిత చర్య అని అన్నారు. నిరుద్యోగుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటం ఆడుతోందని, వెంటనే ఖాళీ పోస్టులను పూర్తి స్థాయిలో భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వరదరాజులు, పట్టణ యువజన అధ్యక్షుడు చెట్నేపల్లి మురళి, సీనియర్ నాయకుడు శేషారెడ్డి, సోషల్ మీడియా మండల అధ్యక్షుడు గాదిలింగ దేవేంద్ర, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గుంతకల్లులో భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల 95వ వర్ధంతి

**గుత్తి పట్టణం, మార్చి 25 ( మనం న్యూస్ ):** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిస్ యూ ) ఆధ్వర్యంలో గుంతకల్ మున్సిపల్ గర్ల్స్ హైస్కూల్‌లో స్వాతంత్ర్య సమరయోధులు భగతసింగ్ , శివరాంరాజగురు , సుఖీదేవతపర్ ల 95వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీరి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుంతకల్ మండల విద్యాశాఖ అధికారి సుబ్బరాయుడు, శంకరనంద డిగ్రీ కళాశాల మాజీ ప్రిన్సిపల్ డాక్టర్ రామకృష్ణ నాయుడు, మున్సిపల్ గర్ల్స్ హైస్కూల్ ఇన్‌చార్జ్ శంకరయ్య పాల్గొన్నారు. సభకు (పిడిసయూ )నియోజకవర్గ కార్యదర్శి వి. వినోద్ అధ్యక్షత వహించారు. వక్తలు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో భగత్ సింగ్ కీలక పాత్ర పోషించారని, ఆయన చిన్న వయస్సులోనే బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా విప్లవ పోరాటాలు నడిపారని తెలిపారు. ముఖ్యంగా జల్లిన్వాలా బాగ్ మస్సాక్రే సంఘటన ఆయనపై తీవ్ర ప్రభావం చూపిందని పేర్కొన్నారు.1928లో సైమన్ కమిషన్ వ్యతిరేక ఆందోళనల సమయంలో జరిగిన లాఠీచార్జ్‌లో లాల లంజపేట్ రాయి గాయపడి మరణించడంతో, దానికి ప్రతీకారంగా బ్రిటిష్ అధికారి సాండర్స్‌ను హత్య చేయడం జరిగిందని గుర్తు చేశారు. అనంతరం 1929 ఏప్రిల్ 8న కేంద్ర అసెంబ్లీలో బాంబులు విసిరి "ఇంక్విలాబ్ జిందాబాద్" నినాదాలతో నిరసన వ్యక్తం చేసిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ అరెస్టు అయ్యారని తెలిపారు.జైల్లో ఖైదీల హక్కుల కోసం వీరు చేసిన నిరసనలు చరిత్రలో నిలిచిపోయాయని, చివరకు 1931 మార్చి 23న బ్రిటిష్ ప్రభుత్వం వీరిని ఉరిశిక్ష అమలు చేసి అమరులుగా మార్చిందని వక్తలు పేర్కొన్నారు.భగత్ సింగ్ కలలుగన్న సమసమాజం సాధన కోసం యువత ముందుకు రావాలని, ఆయన చూపిన మార్గంలో నడవడం ద్వారానే నిజమైన నివాళి అర్పించిన వారమవుతా మని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో( పిడిస్ యూ )నియోజకవర్గ అధ్యక్షుడు పి. అఖిల్, సహాయ కార్యదర్శి బి. భరత్, పట్టణ నాయకులు తన్వీర్, కమల్, చరణ్, శశాంక్, వైభవ్ పాల్గొన్నారు.



